VISALAANDHRA VIJAYAWADA Phone No. 570

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డునెం A 193

మంత్రులతో ప్రభుత్వ పనివారల సమ్మె కమిటీ చర్చలు

హైద్రాబాదు, ఆగస్టు 20
ప్రభుత్వ పనివారల సమ్మెకమిటీ సభ్యులూ ఉభయసభల ప్రతిపక్ష నాయకులూ మన్నగువారు నేడు కార్మిక శాఖ, ప్రజాపనుల శాఖల మంత్రులను కలసుకొని పనివారి కోర్కెలను గురించి చర్చలు జరిపారు. ఈ చర్చలు నేడు మళ్లా జరుగుతాయి. రేపు కూడా సాగుతాయి. (వి. వి)

విశాలాంధ్ర

నంపుటి 7 • విజయవాడ గురువారం శ్రావణం 30-1880 [ఆగస్టు 21-1958] • సంచిక 152

కిలోజోన్
అతిశక్తిగల నల్లి వినాశిని
1 బాక్స్ వీసా 75 న. పై.
వెస్టరన్ ఇండియా కెమికల్ కో.,
బొంబాయి - 2

'అంతర్యుద్ధాన్ని ఏపార్టీ రెచ్చగొట్టినా భారతప్రజలు సాగనివ్వరు'

కమ్యూనిస్టుపార్టీపై సాగిస్తున్న నిందాప్రచారానికి కార్యదర్శి శ్రీ అజయ్ ఘోష్ జవాబు

కర్నూలుజిల్లాలో ప్రతిపక్షులపై కాంగ్రెస్‌నాయకులఘాతుకాలు

జిల్లా కమ్యూనిస్టు కమిటీ నిరసన

కర్నూలు, ఆగస్టు 19

అధికార గ్రూపుకుచెందిన కాంగ్రెసు నాయకులు కర్నూలుజిల్లాలో స్వప్రయోజనాలకోసం తమ ప్రతిపక్షులపై అత్యాచారాలు చేయటం, హింసించడం పరిపాటి అయిందనీ, అధికారులను బెదిరించి దైనందిన పరిపాలనలో జోక్యం కలిగించుకొంటున్నారనీ, కర్నూలుజిల్లా కమ్యూనిస్టుకమిటీ తీర్మానించింది.

కర్నూలుజిల్లా కమ్యూనిస్టు కమిటీ ఆగస్టు 14, 15 తేదీలలో కర్నూల్లో సమావేశమై కర్నూలుజిల్లా పరిస్థితిపై ఈ క్రింది తీర్మానము చేసింది.

కర్నూలుజిల్లాలో గత సంవత్సరంగా జరుగుతున్న హత్యలు, కొట్లాటలలో, అధికార గ్రూపుకు చెందిన కాంగ్రెసువాదుల పాత్ర కర్నూలుజిల్లా ప్రజలను తీవ్రంగా కలవరపెడుతోంది.

ఈ హత్యలలో కాంగ్రెసువారి పాత్ర గలదని రాష్ట్ర అసెంబ్లీలోను, కాన్పిల్లోను ఈ జిల్లాకు చెందిన స్వతంత్ర శాసనసభ్యులు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి, శ్రీ చిన్నకిష్టారెడ్డిగారలు బహిరంగపరచి నిరసన తెల్పిన విషయం అందరికీ తెలిసినదే.

వెనుకటి ఘటనలు

నందికొట్కూరు తాలూకాలో ఒక ముసాయిదారు వెళ్ళే జీపుపై దాడి చేసి తుపాకులతో 4 గురిని కాల్చి చంపిన ఘటన జరిగిన తర్వాత చాలా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి సైతం నందికొట్కూరు బహిరంగసభలో ఈ హత్యలపంగతి ప్రస్తావించి తాలూకా కాంగ్రెసు నాయకుల ప్రవర్తనను తీవ్రంగా బహిరంగంగా ఖండించారు.

అయినా పరిస్థితులు ఏమాత్రము మెరుగుకాలేదు. శ్రీ వెంకటరంగారెడ్డిగారి మందలింపు తర్వాత నే పత్తికొండ తాలూకా హోతూరు గ్రామములో నారాయణప్ప అనే 70 ఏళ్ళ వృద్ధుని పట్టపగలు, 1957 జై-ఎలక్షన్లలో కమ్యూనిస్టులకు సహాయము చేసినాడని హత్యచేసి, అతని కొడుకును కాళ్ళు చేతులు విరగగొట్టారు. తుగ్గలిగ్రామంలో నారాయణ అనే కమ్యూనిస్టు కార్యకర్తను తీవ్రంగాకొట్టి గాయపరచారు.

డోన్ పట్టణంలో ప్రముఖ కాంగ్రెసువాది, మాజీశాసనసభ్యుడూ అయిన శ్రీ కె. వెంకటశెట్టిపై హత్యాప్రయత్నం జరిగింది తీవ్రమైన గాయాలతో వారు బయటపడ్డారు. శ్రీ వెంకటశెట్టి కాంగ్రెసులోని అధికార గ్రూపుకు చెందక పోవడం వల్లనే ఈ హత్యా ప్రయత్నం జరిగిందని జిల్లా అంతటా మాట్లాడుకొంటోంది.

పరిపాలనలో జోక్యం

చిన్న కేసులనుండి హత్య కేసుల వరకు తమ అనుచరవర్గం చిక్కుల్లో కలుగకుండా చేయడానికీ, అలా చిక్కుకున్న వారిని విడిపించుకోడానికీ జిల్లా, తాలూకా కాంగ్రెసు నాయకత్వం బహిరంగంగానే ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం కలిగించుకుంటున్నది.

మంత్రుల పాత్ర

ఆంధ్ర ప్రాంతానికి చెందిన మంత్రులు జిల్లాలో పర్యటించు సందర్భంలో వారి ఉపన్యాసాలు తమ అనుచరవర్గాన్ని అదుపులో పెట్టడానికి గాక ప్రతిపక్షులపై ఉసికొల్పే విధంగా వుంటున్నాయి. కోడుమూరు బహిరంగసభలో శ్రీ సంజీవయ్య "వాడు, వీడు కమ్యూనిస్టుగాడిదా, పెద్దలు - నలిపివేస్తాం - అణచివేస్తాం" అనే పదజాలంతో ఉపన్యసించారు. ప్రజలను పక్షపాతంగా స్వతంత్ర శాసనసభ్యులను గాడిదలుగా చిత్రించిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి కోయిలకుంట్ల ఉపన్యాసమూ, కోయిలకుంట్ల కోసిగిపట్టణాలలో ముఖ్యమంత్రి అనుచిత ప్రవర్తన తమ అనుచరవర్గాన్ని రెచ్చగొట్టే పద్ధతిలోనూ, ప్రజలను విస్మయపరచేలాగున్నాయి.

ఇప్పటికే జిల్లాలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా విషమించాయి. పట్టపగలు నడివీధుల్లోను, ఇండ్ల మీద దాడిచేసి తుపాకులతో హత్యలు జరుగుతున్నాయి. అధికార గ్రూపు కాంగ్రెసుకు చెందని ప్రతిపక్షులకు, ఇతర రాజకీయపార్టీల ముఖ్యులకు అరక్షిత పరిస్థితి ఏర్పడిందనే విషయం ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు గుర్తించడం చాల అవసరం.

ఈ పరిస్థితులను అంతమొందించటానికి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ విషయమై ప్రభుత్వానికి తగిన పద్ధతిని తీసుకురావాలని జిల్లాలోని ప్రజాస్వామికవాదులందరికీ కర్నూలుజిల్లా కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.

పార్లమెంటు కేంద్ర హాలులో సుభాష్ బోస్ చిత్రం

నెలకొల్పాలని కమ్యూనిస్టు పక్ష వినతి

న్యూఢిల్లీ, ఆగస్టు 19

పార్లమెంటు సెంట్రల్ హాలులో సుభాష్ చంద్రబోసు పటం నెలకొల్పాలని కోరుతూ పార్లమెంటులోని కమ్యూనిస్టు గ్రూపు వారు లోక్‌సభ స్పీకరువద్దకు, రాజ్యసభ అధ్యక్షునివద్దకు వెళ్ళి తెలియజేశారు. ఇతర జాతీయ నాయకుల అందరి ఫొటోలూ ఈ హాలులో అలంకరించబడి ఉన్నాయి.

రైల్వేలకు ఆంధ్రనుంచి కలప

హైద్రాబాద్, ఆగస్టు 19

ప్రతి యేటా రైల్వే స్లీపర్లకోసం ఆదిలాబాదుజిల్లా మంచిర్యాల తాలూకా నుంచి మూడు లక్షల ఘనపు అడుగుల కలప సరఫరా చేసుకొనడానికి ఆంధ్ర ప్రభుత్వం కేంద్రంతో సంప్రదింపులు జరుపుతోంది. తెలంగాణా ప్రాంతంనుంచి కలపను ప్రభుత్వమే అమ్ముడం ఇదే మొదలు.

మిగతా రాష్ట్రాలలోకన్నా కేరళలోనే ప్రతిపక్షాలు హెచ్చు స్వేచ్ఛను అనుభవిస్తున్నవని వివరణ

మధుర, ఆగస్టు 19

కేరళ వ్యవహారాలలో కేంద్రప్రభుత్వం జోక్యం కల్పించుకున్న పక్షంలో దేశంలో కమ్యూనిస్టుపార్టీ అంతర్యుద్ధం ప్రారంభిస్తుందంటూ ప్రచారమవుతున్న కట్టుకథలో ఈషణ్మాత్రంకూడా సత్యంలేదని కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ నేడిక్కడ వక్కాణించారు.

"కేరళ వ్యవహారాలలో కేంద్రం జోక్యాన్ని మేము తప్పని అంటాం. అంతేగాని, అంతర్యుద్ధాన్నో లేక తత్తుల్యమైన దానినో మేము బెదరగొడతామన్న మాటకు విలువేలేదు" అని ఆయన ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రకటిస్తూ చెప్పారు.

కేరళలో కేంద్రం జోక్యం కల్పించుకొంటే కమ్యూనిస్టుపార్టీ ఏమి చేస్తుందన్న ప్రశ్నకు ఉత్పన్నం కాదన్న కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం శాంతియుత పంథాకు స్వస్తిచెప్పి, అంతర్యుద్ధం ప్రారంభిస్తుందని కొందరు ప్రచారం చేస్తున్నారు. ఇదికేవలం కట్టుకథమాత్రమేనని నేనుస్పష్టం చేయదల్చుకొన్నాను. ఇందులో ఈషణ్మాత్రంకూడా నిజం లేదని శ్రీ ఘోష్ అన్నారు.

భారతదేశంలో శాంతియుత పద్ధతులద్వారా సోషలిజం స్థాపించటానికి కఠిధా ప్రయత్నించాలని మా పార్టీ అమృతసర్ మహాసభలో స్పష్టమైన నిర్ణయానికి వచ్చింది. ఆ నిర్ణయానికే మేము కట్టుబడి వుంటాం. భారతదేశ ప్రజలను అంతర్యుద్ధంలోకి ఈడ్చాలని ఏ పార్టీ ఎంతత్నించినప్పటికీ, ఆ ప్రయత్నాన్ని అడ్డుకొంటూ, క్రమశిక్షణా బద్ధులూ అయిన మన ప్రజలు సాగనివ్వబోరన్న విశ్వాసం మాకు కలదు అని శ్రీ అజయ్ వివరించారు.

కేంద్ర ప్రభుత్వానికి ఎంతబలమున్నా, ఎన్ని అధికారాలున్నా కేరళ వ్యవహారాలలో జోక్యం కల్పించుకోటం ఏయంత తేలికైన విషయం కాదన్న సంగతికూడా మాకు తెలుసు. కేంద్రప్రభుత్వ జోక్యాన్ని కేరళ ప్రజలూ, వారితో యావద్భారతంలోని ప్రజాస్వామికవాదులూ ఒక్కటై ప్రతిఘటిస్తారు.

కనుక, కేరళ ప్రజలచేత తోటి మూరలో పురుగుల్లాగా ఏరి పారేయబడిన కేరళ కాంగ్రెసు నాయకులు తెచ్చే ఒత్తిడికి తలొగ్గ వద్దని నేను కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కేరళలో పలుచోట్ల బహిరంగ సభలలో నేను ప్రసంగించాను. కేరళ ప్రభుత్వానికి సహాయం చేయాలని కోరుకొంటున్న పక్షంలో ప్రజల రాష్ట్రంలో సంపూర్ణమైన శాంతియుత పరిస్థితులను కాపాడాలని నేను ప్రసంగించిన ప్రతి చోట విజ్ఞప్తి చేశాను. కేరళ ప్రజలపై ప్రారంభించే ఎలాంటి దాడినైనా ఎదుర్కొనగల శక్తిస్తోమతలు ఆ రాష్ట్రంలోని ప్రజాస్వామిక శక్తులకు కలవనే నేను నమ్ముకున్నాను.

శ్రీ అజయ్‌ఘోష్ కేరళ స్థితిపై 76 నిముషాలసేపు ప్రసంగించారు. కేరళలో పరిస్థితులనుగురించి దర్యాప్తు జరిపేనిమిత్తం కాంగ్రెసు అధ్యక్షుడు దేబర్ శేఖరను పంపుతున్నారన్న విషయాన్ని ప్రస్తావించి శ్రీ ఘోష్ ఇలా చెప్పారు:

కేరళలో పరిస్థితినిగురించి దర్యాప్తు జరపటానికిముందు శ్రీ దేబర్ తన శాంతి రాష్ట్రమైన గుర్గాంలో జరుగుతున్న ఘటనలను గురించి దర్యాప్తుజరపటం అవసరం. కేరళలో పరిస్థితులు ఏమీ విషమంగా లేవు పురొక్కిన ఉదంతాలు అనేకం కలవు. అయినప్పటికీ కేరళ ప్రభుత్వం ఎవరినీ అరెస్టు చేయలేదు. నిర్బంధ విధానాన్ని చేపట్టబోమని కేరళ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించింది. ఏమైనాసరే రాష్ట్ర ప్రభుత్వం చేత నిర్బంధ చర్యలు గైకొనేటట్లు చేయాలన్న తలంపుతో ప్రతిపక్షాల వారు విశృంఖలంగా వ్యవహరిస్తున్నారని శ్రీ ఘోష్ వివరించారు.

బొంబాయి, కేరళ ప్రభుత్వాలప్రవర్తనలోతేడా

విద్యార్థులు సాగించిన అణా ఆందోళనోద్యమం విషయంలో కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రతిష్టంభనకు వెనుకాడక రాజీకి సిద్ధపడింది. బొంబాయి ప్రభుత్వం కూడా కేరళ ప్రభుత్వం వలెనే, రాజీకి సిద్ధపడి అమరవీరుల స్మృతిచిహ్నాలను అహ్మదాబాద్‌లో ప్రతిష్ఠించటానికి అంగీకరించి వుంటే గుజరాత్‌లో పోరాటం నిలిచిపోయివుండేది.

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఎలా

(మిగతా 2 వ పేజీలో)

తాజావార్త:

విదేశ సేనల ఉపసంహరణే ప్రధానం

ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20

లెబనాన్, జోర్డాన్‌లలోని విదేశ సేనలను ఉపసంహరించాలన్న డిమాండ్ పైన పట్టుబట్టాలని బిరాన జనరల్ అసెంబ్లీలోని భారత ప్రతినిధికి ఆదేశం పంపినట్లు ప్రధాని నెహ్రూ ఈ వేళ లోక్‌సభలో విదేశ వ్యవహారాలపై చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

ఒప్పందం కుదిరిందా?

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిలుపుదల సమస్యపై

జెనీవా, ఆగస్టు 19

అణ్వస్త్రపాటవ పరీక్షల నిలుపుదల సమస్యపై తుదుట్టుకొనే ఒప్పందాన్ని అన్ని పక్షాలు పాటించేటట్లు చూసేందుకు భాయిదా వేయరచటం సాధ్యమేనని జెనీవాలో ఏడు వారాలుగా సమావేశమై, చర్చలు సాగిస్తున్న ప్రాన్సిచు దేశాల అణ్వస్త్ర నిపుణులు సంపూర్ణమైన ఏకాభిప్రాయానికి వచ్చినట్లు రూఢిగా తెలుస్తోంది.

సికింద్రాబాద్ నగర కమ్యూనిస్టు మహాసభ

హైద్రాబాద్, ఆగస్టు 19

సికింద్రాబాదు నగర కమ్యూనిస్టు మహాసభ ఆగస్టు 23 - 24 తేదీలలో పార్టీ కార్యాలయంలో జరుగుతుంది. హైద్రాబాద్‌నగర కమిటీ కార్యదర్శి శ్రీ కె. ఎల్. నరేంద్ర మహాసభను ప్రారంభిస్తారు. (వి. వి)

నగర మున్సిపల్ కార్మికుల సభ

హైద్రాబాద్, ఆగస్టు 19

హైద్రాబాద్ నగర మున్సిపల్ ప్రజారోగ్య కార్మికులు వాల్టులేలుతుండి హింద్ మజ్దూరుసభ ఏ. సి. టి. యు. సి. సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యాన సమావేశం జరిపారు. శ్రీ టి. గోవిందసింగ్, అమరనాథ బర్మన్, సాంబమూర్తి గార్లు ఆ సభలో ప్రసంగాలు జరిపారు.

కార్మికుల కోర్కెలను తిరస్కరిస్తున్న మున్సిపల్ అధికారులపైఖరిని వారు విమర్శించారు. ఈ కోర్కెల సాధనకోసం ఆగస్టు 25నుంచి సమ్మె చేయాలన్న నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ తీర్మానించారు. (వి. వి)

భూకమతాల బిల్లు: స్పీకరు రూలింగు

హైదరాబాద్, ఆగస్టు 19

భూకమతాల పరిమితి బిల్లును తెలంగాణా ప్రాంతీయసంఘానికి పంపకలసిన అవసరం లేదని శాసనసభ స్పీకరు శ్రీ కాళేశ్వరరావుగారు, నిన్న డాక్టరు చెన్నారెడ్డిగారుతెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డరుపై నేడు రూలింగ్ యిచ్చారు.

సామ్రాజ్యవాదులతో టిసంబంధం భారతదేశానికి చాలా ప్రమాదం

లోక్‌సభలో శ్రీ ఎ. కె. గోపాలన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 19

"సామ్రాజ్యవాదులతో కలసి వుండడం వల్ల మనకేదో లాభం కలుగుతుందనుకోవడం ఉత్త భ్రమ. చరిత్రలోని ప్రతి ఒక్క దశలోనూ మన ప్రయోజనాలకు, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకూ ఘర్షణ తప్పలేదు" అని కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడు లోక్‌సభలో హెచ్చరించారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ పశ్చిమాసియాలో గత మూడేండ్లుగా సామ్రాజ్యవాదుల సాగించుతున్న కుట్రలను బట్టబయలుచేశారు.

ప్రధాన మంత్రి ప్రసంగం అనంతరం ప్రజాసోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ మాట్లాడారు. నేడు లోక్‌సభలో ఆయన చేసిన ప్రసంగం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. పశ్చిమాసియా సమస్యను పరిష్కరించడానికి శిఖరాగ్ర సమావేశం జరగవందుకు ఆయన తన సంతోషాన్ని వెలిబుచ్చారు. రైలు, సోవియట్ యూనియన్‌లను ఖండిస్తూ ఆయన మాట్లాడారు. అరబ్ దేశాలపట్ల అసంతృప్తిని వెల్లడించారు. ఇజ్రాయిల్‌ను నాశనం చేశారంటూ స్తోత్రం చేశారు.

సింగపూర్‌లో అమెరికా యుద్ధనౌకల కేంద్రీకరణను గురించి కాంగ్రెసు సభ్యులైన శ్రీయుతులు జోషి, ఆలా, ఎ. సి. గుహలు తమ ఆందోళన వ్యక్తపరిచారు.

శ్రీ గోపాలన్ ప్రసంగం

ఆచార్య కృపలానీ తీసుకొన్న వైఖరిని విమర్శిస్తూ శ్రీ ఎ. కె. గోపాలన్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. శిఖరాగ్ర సమావేశం నిరుపయోగమనే అభిప్రాయానికి వచ్చినవారిలో ఆచార్య కృపలానీ రెండోవారనీ, మొట్టమొదటివారు ఐసెన్‌హోవర్ అనీ శ్రీ గోపాలన్ పేర్కొన్నారు.

నూనె గనుల ప్రాధాన్యాన్ని గురించి శ్రీ గోపాలన్ తెలుపుతూ, పశ్చిమాసియాలోవున్న నూనెగనులు, నూనె పరిశోధనా యంత్రాగారాలు -అన్నీ నేడు అమెరికా, బ్రిటన్, డచ్చి, ఫ్రెంచి గుత్తవ్యాపారుల ఆధీనంలోవున్న విషయాన్ని సభవారికి జ్ఞప్తికి తెచ్చారు. ఆదేశాలకు అనుగుణ్యం గాని ఒడంబడికలను ఏ విధంగా వాటిపై రుద్దారో కూడా తెలిపారు. పశ్చిమ రాజ్యాలకు అండగావున్న టర్కీ పాత్రను నిశితంగా విమర్శించారు.

పాకిస్తాన్‌లో అప్రతిష్ట పాలైన ప్రస్తుత ప్రభుత్వం ఆసియాలో సామ్రాజ్యవాదుల ఏజెంటుగా వ్యవహరిస్తున్నదని శ్రీ గోపాలన్ ఖండించారు.

పాక్ బెదరింపులకు ఇండియా లొంగదు

అమెరికానుండి తెచ్చుకొన్న ఆయుధాలతో పాకిస్తాన్, భారతదేశాన్ని బెదిరించడంకోసమే పరిహద్దులో చిల్లరతగాదాలకు సిద్ధమైనదని శ్రీ గోపాలన్ అన్నారు. పాకిస్తాన్ బెదిరింపులకు భారతదేశం లొంగిపోయే దిశాదశేవిషయం పాక్ పాలకులు గ్రహించేటట్లు మనం వ్యవహరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నిరాపలో ఐసెన్‌హోవర్ చేసిన ప్రసంగాన్ని శ్రీ గోపాలన్ ఖండించారు. గుర్రాక్రమణదారులకు మరణశాసనం పెట్టే హక్కుఎంతమాత్రం లేదన్నారు.

బ్రిటన్‌తో ఎందుకీ పొత్తు?

బ్రిటిష్ కామన్ వెల్త్‌నుండి ఇండియా వైదొలగాలని శ్రీ గోపా

మిగతా 4 వ పేజీలో

భారత-జెక్ దేశాల మధ్య ఒప్పందం

రు. 10 కోట్ల వ్యయంతో ఫౌండ్రీ నిర్మాణకేంద్రం స్థాపనకు

న్యూఢిల్లీ, ఆగస్టు 20

పీహారులోని రాంచి సమీపంలో కల హతియాబద్ద ఫౌండ్రీలను నిర్మించే యంత్రాగారాన్ని నెలకొల్పుటకు భారత-జెకోస్లొవేకియాలమధ్య నేడు ఒప్పందం జరిగింది. సోవియట్ యూనియన్ సహాయంతో నిర్మించబోయే భారీయంత్రనిర్మాణకేంద్రానికి ఈ ఫౌండ్రీ ఫ్యాక్టరీ ప్రాతిపదికగా ఉంటుంది.

భారత వాణిజ్య, పరిశ్రమలశాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఎ. నరసారావు జెకోస్లొవేకియా వెళ్ళి ఎస్సెస్సెస్ప్రధానడిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఓ. మోజిస్కాలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం జెకోస్లొవేకియా ఫ్యాక్టరీ యంత్రభాగాలను తయారుచేసి ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పర్యవేక్షించి, సాంకేతిక సలహాలను ఇస్తుంది. భారతీయ సాంకేతిక ప్రవీణులకు తమ దేశంలోనూ యిక్కడా కూడా తర్ఫీదు చేస్తుంది. 1962 నాటికి యీ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

ఈ ఫ్యాక్టరీకి కావలసిన యంత్రపరికరాలకు రు 10 కోట్లు అవుతాయని, ఇందులో 10% భారతవారిలో యివ్వవలసి వుంటుందని జెక్ ప్రతినిధి తెలియజేశారు. "ఈ ధనంతో జెకోస్లొవేకియా భారతదేశంలో కావలసిన సామగ్రిని కొనుక్కుంటుంది. మిగిలిన డబ్బు ఎనిమిది వాయిదాల్లో భారతవారిచేతనూ, స్టెర్లింగ్‌లో గాని ఏదీ జెకోస్లొవేకియా కోరితే ఆ నాణాలలో భారతదేశం యిస్తుంది. ఇందుపై నూటికి 4½ వడ్డీ చెల్లించాలి. యంత్రభాగాలన్నీ దిగుమతి అయిన రోజునుండి మాత్రమే వడ్డీ చెల్లించాలి. యంత్రభాగాలకు నిర్ణయించిన ధర ఖాయంగా ఉంటుంది. ఆ తరువాత ముడిపదార్థులధరల తేడాను, పెరుగుదలలతో నిమిత్తంలేదు. జెకోస్లొవేకియా నుండి సాధ్యమైనంతవరకు భారతదేశపు ఓడల ద్వారానే ఈ సామగ్రిని దిగుమతిచేయాలనీ ఉభయులూ అంగీకరించారు" అని తెలిపారు.

ఒప్పందం గురించి భారతప్రభుత్వ ప్రకటనలో ఇలావుంది: జెకోస్లొవేకియా సహకారంతో నెలకొల్పుతున్న ఈ ఫౌండ్రీ ఫ్యాక్టరీ సామర్థ్యానికి ఉత్పత్తి ఒక్కొక్కటి 50 టన్నులబరువుండే 25 వేలటన్నుల పోతపోసిన ఇనుప యంత్రపరికరాలను ఒక్కొక్కటి 50 టన్నుల బరువుండే 14,000 టన్నుల ఉక్కు యంత్ర పరికరాలను యింకా యితర పరికరాలను తయారుచేస్తుంది.

జోలియో క్యూరీకి జోహార్లు

హైద్రాబాద్, ఆగస్టు 19

ఇక్కడ ప్రాంతీయ పరిశోధనాగార సభ్యులు, భారతశాస్త్ర విజ్ఞాన పరిశోధకులు హైద్రాబాద్ శాఖవారు ప్రముఖ అణుశాస్త్రవేత్త జోలియో క్యూరీకి జోహార్లర్పించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ హుసేన్ జోలియో క్యూరీ గుణగణాలనుకీర్తి పూర్వధ్యాలను మానవ కారణాన్ని ప్రస్తుతిస్తూ ప్రసంగించారు. (వి. వి.)

శోభకృన్నామ సంవత్సరం
చాంద్రమాన నిజ శ్రావణ
శుద్ధ సప్తమి సా 5-47
విశాఖ రా. 2-29

విశాలాంధ్ర

గురువారం 21-8-58
శకమాన శ్రావణం 30-1880

మరొక బాండుంగ్ సమావేశం జరపాలి

పశ్చిమాసియానుండి విదేశీ సేనలను ఉపసంహరించాలని ప్రపంచ ప్రజలు, శాంతిప్రియ రాజ్యాలు ఎంతగా ఆందోళన చేసినా, లెబనాన్, జోర్డాన్‌ల్లోని అమెరికా, బ్రిటిష్ సేనలు నేటికీ అక్కడే తిష్టవేసి ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న విశ్వ రాజ్యసమితి సర్వసాధ్య సమావేశంలో పశ్చిమరాజ్యాలు ప్రదర్శిస్తున్న వైఖరిని పరిశీలించినా, సాధ్యమైనంత కాలం ఆ ప్రాంతంలో తమ సేనల నుంచటమే వారి విధానమని స్పష్టమౌతున్నది.

అమెరికా యుద్ధనౌకలు సింగపూర్‌లో పెద్ద ఎత్తున కేంద్రీకరించబడు తున్నవని కాబోవార్తలు తెలుపుతున్నాయి ఆగ్నేయాసియాను పశ్చిమాసియా సంక్షోభంనుండి రక్షించడంకోసమే ఈ చర్యకు అమెరికావారు పూనుకున్నారట హిందూ మహాసముద్రంలోని కీలకప్రాంతాలలోగిడ్డంగులను స్థావరాలను నెలకొల్పడానికి, పశ్చిమాసియాలోని తమ సైనిక దళాలకు ఎప్పటికప్పుడు ఒక అడుగు వెనక్కు నెడుతున్నాయి.

అనుక్షణం యిట్టి ఆందోళనాపూరిత వాతావరణాన్ని కలిగించటమే సామ్రాజ్యవాదుల లక్ష్యం. జాతీయ స్వాతంత్ర్యం పొంది, శాంతియుతంగా దేశ పునర్నిర్మాణాన్ని సాగించుకుందామని యత్నిస్తున్న ఇండియా వంటి దేశాల యత్నాలు, ఇట్టి ప్రపంచ ఉద్రిక్తత వలన ఎప్పటికప్పుడు దెబ్బతింటున్నాయి.

ఆసియా ఆఫ్రికా దేశాలు తిరిగి తమస్వాతంత్ర్యాన్ని, శాంతిదీక్షను, ముక్తకంఠంతో ఎలుగెత్తి చాటవలసిన సమయం ఆసన్నమైంది. భారత దేశం ఇందుకు దొరవతో కృషి చేయటం కూడా అవసరం.

మొదటి బాండుంగ్ సమావేశం జరపటంలో ఎంతో దొరవను ప్రదర్శించిన భారత ప్రభుత్వం, ఇటీవలి అట్టి దొరవను కొంత వరకు కోల్పోయిందని అని సంశయించవలసి వస్తున్నది.

అమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణ చర్యలను సూటిగా ఎదిరించక, కొంత మెతకదనం చూపడంద్వారా, అమెరికా మనకు మరింతగా ఆర్థికసహాయం చేస్తుందని ఆశించే శక్తులు భారతదేశంలో బలంగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వంలోను అట్టి శక్తులు లేకపోలేదు. కిరి వత్తిడికి ఒక్కొక్కప్పుడు ప్రధాని నెహ్రూ లొంగిపోతున్నారా అని అనుమానించవలసి వుంటుంది.

లోక్‌సభ చర్చలో ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ కాంగ్రెసు పార్టీకి చెందిన ఆచార్య రంగా వెలిబుచ్చిన అభిప్రాయాలు గమనించదగినవి. శిఖరాగ్ర సమావేశం విఫలమైనందుకు కృపలానీగారికి సంతోషంగా ఉన్నదట! ఈజిప్టుపై బ్రిటన్ ఫ్రాన్సులతో పాటు దాడి చేసిన ఇజ్రాయల్ నాగరిక దేశమట! వైనా, సోవియటు దేశాలు శాంతి స్థాపనకు చేస్తున్న కృషి కృపలానీగారికి కంటకంగా వుందట! కృపలానీ అభిప్రాయాలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని రంగాగారు ప్రకటించారు.

ప్ర. సో. పార్టీ సాధారణ సభ్యుల భావాలకు కాంగ్రెసులోని అశేషసభ్యులఅభిప్రాయాలకు కృపలానీ,రంగాగార్ల ప్రసంగాలు ప్రతిబింబాలు కావని స్పష్టం. ఏమైనా కొందరు నాయకులలో భారతప్రభుత్వం అనుసరిస్తున్న శాంతిప్రియ విదేశాంగ విధానంపట్ల ఎంతటి అయిష్టత ఉన్నదో వీరి ప్రసంగాలు తెలియజేస్తాయి.

మరొక బాండుంగ్ సమావేశం జరిపి, ఆసియా శాంతి వాణిని ప్రపంచం నలుమూలలా మరొక్కసారి ప్రతిధ్వనింపచేసినపుడే, ఇట్టి అభివృద్ధి నిరోధక శక్తులు ప్రభావం తగ్గగలదు. అందుకు ప్రధాని [illegible] ప్రయత్నించాలని కోరుతున్నాము

పదహారేళ్ల అమరుల ఎత్తు ఉన్న అరణ్యధ సుహృత్ శ్రీనగర్ నుండి యాత్రికులు సాధువులు బయలు దేరి ఆగస్టు 19 న జేశీర్ వచ్చారు.

ఆంధ్ర శాసనసభ ప్రశ్నోత్తరాలు :

అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నం: నెలకొల్పాలని ప్రభుత్వ యోచన

హైదరాబాదు, ఆగస్టు 19

అల్లూరి సీతారామరాజుగారికి సముచిత స్మారకం నిర్మించాలని ఆంధ్ర ప్రభుత్వం యోచిస్తున్నదనీ, కాగా ఆ స్మారకాన్ని ఎప్పుడు, ఎక్కడ, ఎలాగ నిర్మించేది నిర్ణయించడముకోసం ఒక కమిటీని వేస్తున్నామనీ ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు నేడు ఆంధ్ర శాసనసభలో శ్రీ మహ్మద్ తహసీల్ అడిగిన ఒక ప్రశ్నకు జవాబుచెప్పారు.

అంటురోగాలు

రాష్ట్రంలో పలుతావుల్లో మశూచి రంగాలున్న అంటురోగాలను గురించి వచ్చిన పరిపన్నెండు ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెపుతూ పారిశుధ్యమైనంతవరకు టీకాలూ, ఇంజక్షనులూ ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. డాక్టర్లు, సిబ్బందీ, మందులూ అందడంలో ఆలస్యం జరుగుతున్నమాట వాస్తవమేనని ఆయన ఒప్పుకున్నారు. పంటకోతలకాలంలో వ్యవసాయ కూలీలు అనేక ప్రాంతాల నుంచి గ్రామాల్లోకి వస్తారు కాబట్టి ఆరోజుల్లో నివారణచర్యలు చైతన్యవంతం సాధ్యంకాదన్నారు.

కోనసీమ బ్యాంకు కారు కొనుగోలు

శ్రీ అల్లూరి వెంకట రామరాజుగారడిగిన ఒక ప్రశ్నకు సహకార మంత్రి సమాధానంచెపుతూ జనరల్ బాడీ అనుమతి లేనిదే కోనసీమ సెంట్రల్ బ్యాంకువారు (అమలాపురం) 17 వేల ఖర్చుచేసి ఒక కారు కొన్నారని చెప్పారు. కారు బిల్లు యిలను త్వరగా వసూలు చేయడంకోసం కార్యవర్గంవారే నిర్ణయంచేసి ఈ కారు కొన్నారు. ఆ తర్వాత ఆ నిర్ణయాన్ని జనరల్ బాడీ ఆమోదించిందని చెప్పారు.

జాతీయ నాయకుల విగ్రహాలు

జాతీయ నాయకుల విగ్రహాలను గురించి వేసినప్రశ్నకు స్థానిక స్వపరిపాలనమంత్రి సమాధానం యిస్తూ జాతీయనాయకుల పోలికలులేని విగ్రహాలను తొలగించ వలసిందిగా కలెక్టర్లకు ఉత్తర్వులు చేశామని చెప్పారు. ఏ స్థానికసంస్థ అయినా విగ్రహాలు స్థాపించాలనుకొంటే ముందు కలెక్టర్ అనుమతి పొందవలసి వుందన్నారు.

లోక్‌సభ ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

వస్త్రాలపై ఎక్సైజ్ సుంకం తగ్గించడం వలన నిల్వపడి పోయిన దేశీయ వస్త్రాలు చాలా విడుదల అయ్యాయనీ, రాయితీ పెంచిన అనంతరం 20 వేల చేతి బట్ట అమ్ముడైనదనీ పరిశ్రమల వాణిజ్యశాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో తెలియజేశారు దాదాపు 26 బట్టల మిల్లులు మూతపడే ప్రమాదం తప్పిందనీ అన్నారు. నిపుణుల విచారణకమిటీ నివేదికపై ప్రభుత్వం ఏమి తీసుకున్నదని అడిగిన ప్రశ్నకు మంత్రిపై సమాధానం యిచ్చారు.

గ్రాహమ్ నివేదిక

గ్రాహమ్ నివేదికపై భారత ప్రభుత్వం త్వరలో సంప్రదిస్తుందని బ్రిటిష్ మంత్రి ఎల్లెస్ బోబుల్ రాజ్యసభలో తెల్పిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తూ, ఈ విషయంపై భారత ప్రభుత్వం అభిప్రాయం ఏమిటని శ్రీయుత రేణు చక్రవర్తి ఒక ప్రశ్న అడిగారు. ఇందుకు విదేశాంగశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీఖాన్ ప్రతిపాదనలకంగా సమాధానం యిస్తూ, కామన్వెల్త్ ప్రభుత్వాలు ఒకదానితో మరొకటి అనేక విషయాలపై సంప్రదించుకుంటాయనీ, ఇది సాధారణ స్వభావం కల్గినదనీ తెలియజేశారు.

రు. 5400 ల గరిష్ట పరిమితికి ప్రణాళికా సంఘం వ్యతిరేకం

ఆంధ్ర భూకమతాల బిల్లుపై అసమ్మతి తెలియజేసినట్లు వార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 18

సాలుకి 3600 రూపాయలు దాటకుండా, 5400 రూపాయలు నికరాదాయం వచ్చే భూకమతాలను ఆంధ్ర ప్రభుత్వం గరిష్ట ప్రమాణంగా నిర్ణయించడాన్ని ప్రణాళికా సంఘం వ్యతిరేకించినట్లు తెలుస్తుంది. దేశంలోని భూకమతాల సగటు ప్రమాణాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయిస్తూన్న ప్రమాణం చాల దూరం పోతున్నదనీ, పైగా తెలంగాణా ప్రాంతాల్లో కొన్నిచోట్ల గరిష్ట ప్రమాణంగా అనుమతించిన సాలుకు 3600 రూపాయలు నికరాదాయం వచ్చే భూకమతాల కన్నా ఇది చాల పెద్దదనీ ప్రణాళికా సంఘంవారు ఖండిస్తున్నట్లు తెలుస్తుంది

ప్రణాళికా సంఘం తన అభిప్రాయాలను ఆంధ్ర ప్రభుత్వానికి తెలియజేసింది అయితే ఇవి ఆదేశాలుగా తెల్పడానికి రావు కాబట్టి, ఈ సమస్యనిప్పుడు తగిన స్థాయిలో పరిష్కరించి ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తుంది

భూసంస్కరణలను సత్వరం అమలు జరిపించడంకోసం కాంగ్రెసు కార్యవర్గం ఢేబర్, హోమ్ మంత్రి పంత్, ఆర్థికమంత్రి మొరార్జీదేశాయ్‌లతో ఒక ఉపసంఘాన్ని నియమించింది. భూసంస్కరణల విషయమై ప్రణాళికా సంఘం చేసిన సూచనలను అన్ని రాష్ట్రాలూ ఖచ్చితంగా పాటించాలనేదే కాంగ్రెసు కార్యవర్గం అభిప్రాయమని చెప్తుకుంటున్నారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో ఢేబర్ ఇటీవల జరిపిన చర్చలకూడా ఈ దృష్టితోనే జరిగాయని అనుకుంటున్నారు.

ఇంతేకాకుండా ఆంధ్రప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ప్రమాణమేగనుక అమలుజరిగితే ఇతరరాష్ట్రాల్లో కలుగనున్న పరిణామాలను గురించికూడా కొంత ఆందోళన ఉన్నట్లు తెలుస్తుంది. ఉదాహరణకు మధ్యప్రదేశ్ రెవెన్యూశాఖా మంత్రి ఇటీవల ప్రణాళికా సంఘంతోనూ, కాంగ్రెసు అధ్యక్షులు ఢేబర్‌తోనూ మాట్లాడినప్పుడు, తన ప్రభుత్వం 4200 రూపాయలు ఆదాయమువచ్చే భూకమతాలను గరిష్ట ప్రమాణంగా నిర్ణయించాలనుకుంటున్నదనీ,అయితే ఆంధ్రప్రభుత్వ నిర్ణయమే గనుక అమలుజరిగితే, దానికి దీనికి ఉండే వ్యత్యాసంవల్ల ఏమయినా అలజడి వస్తుందేమో అని భయపడుతున్నామని అన్నట్లు తెలుస్తోంది.

భూసంస్కరణల ఆసియాలు

ప్రణాళికా సంఘం విమర్శ

భూసంస్కరణల ఆశయాలను తిన్నగా స్వీకరించి ప్రణాళిక 178 పుట 8వ పేరాలో ఇలా వుంది.

భూసంస్కరణలను అమలుజరపడంలో కొందరు ప్రతిపాదనలన్నాయి. ఒకటి: ప్రస్తుత వ్యవసాయ పద్ధతి పట్ల ఉత్సాహ విషయంలో ఏర్పాటే ఆటంకాలను తొలగించడం రెండు: సాధ్యమైనంత త్వరలో ఉత్తమ వైపుణ్యం అధికోత్పత్తి సాధ్యమయే వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి తగు పరిస్థితులను కల్పించడం.

ఈ రెండు అంశాలూ పరస్పర సంబంధం కలవి భూసంస్కరణల్లో కొన్ని అంశాలు ఎక్కువగా మొదటివానికి ప్రోద్బలమిస్తే మరి కొన్ని రెండవదానికి దోహదం చేస్తాయి. ఈ విధంగా సాధ్య దశారీతిలో తొలగించి కొద్దిగట్టుకు పరిమితి కల్పించడంలో వున్నోద్దేశ్యం వ్యవసాయవ్యవస్థలో దున్నే వారికి సముచిత స్థానం కల్పించడం గతంలో అతనిపైబడిన భారాలను తగ్గించడం లేదా తొలగించడం, పంటను అధికం చేయడంకోసం అతనికి సంపూర్ణ ఉత్సాహాన్ని కల్పించడం అలాగే గ్రామీణ ఆర్థికవ్యవస్థను సుస్థిరం చేయాలంటే కౌలుదారులకూ ప్రభుత్వానికీ ప్రత్యక్ష సంబంధం కల్పించడం, కౌలుదారు, భూస్వాములు అనే పద్ధతిని అంతంచేయటం అత్యవసరం. భారతదేశ పరిస్థితులను బట్టి ఏ రకంగా అభివృద్ధి పొందాలన్నా ఆ రకంగా అదాయాలలోనూ, ఆస్తులలోనూ పెద్ద తారతమ్యం వుండరాదు. ఇది భూసంస్కరణల విషయంలో మరి అవసరం. సాగుకు లభ్యమయ్యే భూమి సమాంతరంగానే పరిమితంగా వుంటుంది. గ్రామసీమల్లో భూమి యాజమాన్యం అనేది ఆయా వర్గాల సాంఘిక అంతస్తులను ఆర్థిక అవకాశాలను నిర్ణయించే ప్రధానాంశంగా ఉండే. అభివృద్ధికరమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిర్మించాలంటే భూమి యాజమాన్యంలో సమతారతమ్యాలను చాలావరకు తగ్గించవలసివుంటుంది. ప్రస్తుతం పంటిపై అయిన వృద్ధినీ కౌలుశాల పరిమితినీ బట్టి చూస్తే సీలింగుకన్నా ఎక్కువగా వున్న భూమితిరిగి పంచిపెట్టడం వల్ల పరిమితమైన ఫలితాలు మాత్రమే కలుగవచ్చును అనుకున్నప్పటికీ గ్రామాలలో భూమిలేని నిరుపేదలు కొంతమంది సాంఘిక [illegible] నుంచి విముక్తి కొనడానికీ ఇతరులతోపాటు తమకుకూడా సమానావకాశాలున్నాయని భావించడానికీ వీలుగా స్వతీయ ప్రణాళికాలంలో ఈ విషయమై కొన్ని నిబంధనలు కొనడం చాలా ముఖ్యం. సమాంతర గ్రామీణ ఆర్థికవ్యవస్థను పెంపొందించడం కోసం భూమి యాజమాన్యం విషయంలో అసమానతలను తొలగించడం చాలా అవసరం. ఎక్కువ తారతమ్యాలు లేని వర్గాలలోనే సమాంతరం [illegible] అందుకని మధ్య [illegible] కల్పించి [illegible] ప్రభుత్వానికీ ప్రత్యక్ష సంబంధం కల్పించడానికి తగు చర్యలు చేకొంటే అది ప్రధానంగా రైతాంగం యాజమాన్యంలో వ్యవసాయిక ఆర్థికవ్యవస్థ [illegible]

దండకారణ్య పథకం

న్యూఢిల్లీ, ఆగస్టు 19

[illegible] నుండి వచ్చిన [illegible] నిమిత్తం దండకారణ్య పథకం ప్రధానంగా ఉద్దేశించబడిందని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో తెలియజేశారు. అక్కడ నివసించే ఆటవిక జాతులవారిని దృష్టిలో పెట్టుకొంటామని ఆయన అన్నారు. అవకాశం ఉంటే ఇతర రాష్ట్రాలనుండికూడా జనం అక్కడికి రావచ్చునన్నారు.

త్వంలో సంప్రదిస్తున్నామని బ్రిటిష్ మంత్రి ఎల్లెస్ బోబుల్ రాజ్యసభలో తెల్పిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తూ, ఈ విషయంపై భారత ప్రభుత్వం అభిప్రాయం ఏమిటని శ్రీయుత రేణు చక్రవర్తి ఒక ప్రశ్న అడిగారు. ఇందుకు విదేశాంగశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీఖాన్ ప్రతిపాదనలకంగా సమాధానం యిస్తూ, కామన్వెల్త్ ప్రభుత్వాలు ఒకదానితో మరొకటి అనేక విషయాలపై సంప్రదించుకుంటాయనీ, ఇది సాధారణ స్వభావం కల్గినదనీ తెలియజేశారు.

దేశ సమైక్యతకు ముప్పు తేవద్దని కేంద్రానికి విజ్ఞప్తి

(మొదటిపేజీ తరువాయి)

ప్రాథమిక పాఠశాలల్లోయేగాక తలం పులతో మాత్రమే ఏర్పడిన ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయనీ, ఏలోపిధంగా కేంద్రం జోక్యం కల్పించుకొనేటట్లు చూడడమే ప్రతిపక్షాల పరమావధిగా వుందని శ్రీ ఘోష్ వివరించారు.

కేరళలో ప్రతిపక్షాల లక్ష్యమేమిటో తెలియదు; వారు ఆందోళనం సృష్టించుటయేతప్ప లేదు. ఇప్పుడున్న ప్రభుత్వాన్ని అధికారంనుంచి తొలగిపోవటమేగా వారికి కావలసింది? అయితే ఆ తర్వాత జరగవలసిన కార్యక్రమం ఏమిటి? వారంతా కలిసి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరుస్తారా? కమ్యూనిస్టు ప్రభుత్వం పోవాలి అన్నంతవరకే కేరళ ప్రతిపక్షాల మధ్య ఏకాభిప్రాయంవుంది. ఉత్తర కార్యక్రమం విషయంలో ఒకరు ఏటికీడిస్తే మరొకరు కోటికీడ్చినట్టు వ్యవహరిస్తారు.

ఈ సందర్భంలో నేనింతకుముందే బహిరంగంగా చేసిన సూచనను మరొకసారి చేస్తున్నాను. కేరళలో ప్రతిపక్ష నాయకులుగా వ్యవహరిస్తున్న శ్రీ పనంపల్లి గోవిందమేనన్, శ్రీ పట్టం తాను పిళ్లై, శ్రీ పి. టి. చాకో - ఈ ముగ్గురూ కలసి, తమలో తాము చర్చించుకొని, కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంనుంచి తొలగిన తరువాత ముఖ్యమంత్రి ఎవరు కావాలో ఒక ఒప్పందానికి రాగలరా? రమ్మన మనండి చూద్దాం. అప్పుడు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిస్తమని శ్రీ నంబూద్రిపాద్‌ను అడుగుదాం. కాని, ప్రతిపక్ష నాయకులు ఆ పనిని చేయలేరు. కమ్యూనిస్టులు అధికారంలోనుంచి పోవాలి అన్నంతవరకే వారిమధ్య ఏకీభావం; ఆ తరువాత "ఎవరికి వారే యమునాతీరే." కేరళం అందుకోసమే వారు నందు దొరికినప్పుడల్లా కల్లోలాలు ప్రేరేపించటానికి ప్రయత్నిస్తున్నారు.

ఇంతకుముందు, కేరళ ప్రభుత్వం పోలీసులను ఉపయోగించటంలేదు గనుక అధికారంనుంచి వైదొలగాలని ప్రతిపక్షాలవారు కాకిగోల ప్రారంభించారు. ఇప్పుడుపోలీసులను ఉపయోగించింది కనుక కుంత్రివర్గం వైదొలగాలని వారు అంటున్నారు.

కేరళలో అన్ని పక్షాలవారు ఈమధ్య బహిరంగసభలను యథేచ్ఛగా ఏర్పాటు చేసుకొంటున్నారు. అక్కడ ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడలేదనటానికీ, ఎవరి స్వేచ్ఛకూ విఘాతం కలగలేదనటానికి ఇదే చక్కని నిదర్శనమని శ్రీ ఘోష్ చెప్పారు.

జాతీయైక్యతకు ముప్పు తేవద్దు

కేరళ విషయంలో కేంద్రం జోక్యం కల్పించుకోవటంవలే ప్రజాస్వామ్యాన్ని అభాసుపాజేయటమే కాగలదు. భారత రాజ్యాంగానికి అది పూర్తి విరుద్ధం.

కేరళ కాంగ్రెసువారు కేంద్రంలోని కాంగ్రెసు అధికారాన్ని ఆధారం చేసుకొని, నిలదొక్కుకొనేందుకు ప్రయత్నించటం మానాలి. రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలు పొందటానికి వారు ప్రయత్నిస్తే మంచిది.

భారతదేశ ఐక్యతను కాపాడాలని పండిట్ నెహ్రూ పడిపడి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే కేరళ విషయంలో కేంద్రం పాక్షికవైఖరిని ప్రదర్శించటం అంటే అమూల్యమైన దేశ ఐక్యతకు ముప్పు తేవటమే అవుతుంది. అన్ని రాష్ట్రాల విషయంలోను కేంద్ర ప్రభుత్వం నిష్పక్షికమైన వైఖరిని అవలంబించినప్పుడే, దేశ సమైక్యత పటిష్టతర మవుతుందని శ్రీ ఘోష్ చెప్పారు.

కేరళ ప్రభుత్వానికి విశేష అధికారాలు కావాలని కమ్యూనిస్టుపార్టీ కోరటం లేదు. ఇతర రాష్ట్రాలతో కేరళనుకూడా సమానంగా చూడమనిమాత్రమే మేము కోరుతున్నాం.

పండిత నెహ్రూపై ప్రత్యేక బాధ్యత

పండిత నెహ్రూ [illegible] ప్రధాని మంత్రి మాత్రమే కాదు దేశంలోని మహనీయులలో ఆయన అగ్రేసరుడు. అందుచేత ఆయన యితరులవత్తిడికి లొంగిపోయి, పాక్షిక వైఖరిని ప్రదర్శించరాని దేశ ప్రజలు కాంక్షిస్తున్నారు. [illegible] ఆయనే అన్నారు.

కాంగ్రెసు నాయకులు కనుక ప్రజలు నేర్పే గుణపాఠాలను సరాలంలో గ్రహించకపోతే, బలవత్తరమైన బ్రిటిషు పాలకులనే పారద్రోలగల్గిన ప్రజలు, కాంగ్రెసుకు అధికారం కట్టబెట్టినప్రజలు తిరిగి అధికారం నుంచి కాంగ్రెసు వారిని గెంటివేసి తీరుతారు. అందుకు అవసరమైన శక్తిసామర్థ్యాలు ప్రజలకు గలవు కేరళలోనేకాదు, పశ్చిమ ఎన్నికలలో అనేకరాష్ట్రాలలో కాంగ్రెసుకు పరాభవం తప్పదని శ్రీ ఘోష్ హెచ్చరించారు.

ఆరోపణలకు సమాధానాలు

కేరళ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలన్నింటికీ శ్రీ ఘోష్ తన ప్రసంగంలో సవిపరమైన సమాధానాలిచ్చారు.

కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రజాస్వామ్య విరుద్ధమైన పద్ధతిలో ప్రవర్తిస్తున్నదని ఆరోపిస్తున్నారు. కాని వాస్తవమేమిటి? లోగడ 100 మంది సభ్యులుగల శాసనసభలో ప్ర. సో. పార్టీకి కేవలం 14 మంది సభ్యులు మాత్రమే వున్నప్పటికీ, ప్ర. సో. పార్టీ అందల మెక్కి, పరిపాలన సాగించింది. కాని ప్రస్తుతం 126 మంది సభ్యులు గల శాసనసభలో మా పక్షం తరఫున సభ్యులు 65 మంది వున్నారు. మరి ఏది ప్రజాస్వామ్యం?

అయితే ఈ సందర్భంలో ఒక ప్రశ్న ఉత్పన్నంకావచ్చు: మెజారిటీ పార్టీ ప్రభుత్వాలన్నీ ప్రజాస్వామ్య బద్ధమైన పద్ధతిలో వ్యవహరించినట్లే భావించవచ్చా? అలా భావించవచ్చునని నేను చెప్పటంలేదు. ప్రతిప్రజాస్వామిక దేశంలోను మైనారిటీ పార్టీలవారు ప్రజలను తమ వైపుకు తిప్పుకొని, మెజారిటీపార్టీగా అభివృద్ధి చెందటానికి సకల అవకాశాలను మెజారిటీపార్టీ కల్పించవలసివుంటుంది. అలాంటి అవకాశాలు కేరళలో ఈ వారు కల్పించబడినవా? దేశంలోని ఇతర రాష్ట్రాలలో కన్నా హెచ్చు అవకాశాలను, స్వేచ్ఛనుగత పదహారు మాసాలుగా కేరళలో ప్రతిపక్షాలు అనుభవిస్తున్నాయని శ్రీ ఘోష్ వక్కాణించారు.

అణా ఆందోళన నిజస్వరూపం

విద్యార్థుల అణా ఆందోళనను ప్రస్తావించి, శ్రీ ఘోష్ ఇలా చెప్పారు:

కేరళ ప్రభుత్వం విద్యార్థులందరికీ సగం చేటుకే రవాణా టిక్కెట్టులు లభించే సౌకర్యం కలుగజేసింది. ఈ సౌకర్యంవల్ల పేలాదివిద్యార్థులు లాభం పొందారు. కాని, ఏదో ఒకటి రెండు పాఠశాలల విద్యార్థులకు అన్యాయం జరిగిందనే నెపంతో రాష్ట్రమంతటా అణా ఆందోళనను ప్రతిపక్షాలవారు ప్రోత్సహించారు దౌర్జన్యచర్యలకు పురికొల్పారు.

పాఠ్యగ్రంథాల విషయం

పాఠ్యగ్రంథాలలో కమ్యూనిస్టు ప్రచారాన్ని చొప్పించారంటూ ప్రతిపక్షాలు లేపిన గాలిదుమారం గురించి చెప్పుతూ శ్రీ ఘోష్ ఇలా వివరించారు.

ప్రతిపక్షాలవారు చెప్పుతున్న పాఠ్యగ్రంథంలో సోవియట్, చైనా దేశాల విప్లవానికి సంబంధించిన పాఠాలున్నవి. అయితే ఆ పాఠ్యగ్రంథాన్ని రచించినది కేరళలోని ఒక సుప్రసిద్ధ గాంధేవాది. కమ్యూనిస్టులు అధికారంలో కి రావడానికి పూర్వమే ఆ పుస్తకం కేరళలో పాఠ్యగ్రంథంగా వుంది. 'పరిపూర్ణమైన' పైస్తవులు ముఖ్యమంత్రిగా వున్నప్పుడే అది పాఠ్యగ్రంథంగా ప్రవేశపెట్టబడింది. కమ్యూనిస్టుప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాతకూడా అదే గ్రంథం పాఠశాలల్లో బోధించబడుతున్నది. బడిపిల్లల మనస్సులను కమ్యూనిస్టు ప్రచారంతో కలుషితం చేయటం అంటే ఇదేనా? అని శ్రీ ఘోష్ ప్రశ్నించారు.

కేరళ హైకోర్టు నిర్ణయంపై నిందలు

కేరళలో [illegible] మేజిస్ట్రేట్ అధికారాలను ఊడదీసివేశారంటూ, కాంగ్రెసు వాదులు సాగిస్తున్న ప్రచారం నిజానికి కమ్యూనిస్టులకు వర్తించబోదు. వారు కేరళ హైకోర్టు నిర్ణయాన్నే సమర్థిస్తున్నారు. ఈ విషయంవారు గమనించటం మంచిది.

ఒక అధికారిని ఒక చోటనుంచి మరొకచోటకు బదిలీ చేయటంపై కాంగ్రెసువాదులు చేస్తున్న ఆరోపణను ప్రస్తావించి శ్రీ ఘోష్ ఇలా చెప్పారు:

తిరువనంతపురంలోని కాంగ్రెసువాదులు ఆ అధికారిపై ఎన్నో ఫిర్యాదులను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. దానిపై రాష్ట్ర ప్రభుత్వం ఆ అధికారిని బదిలీచేసింది. అందుచేత కాంగ్రెసువాదులు చేస్తున్న ప్రచారం తిరువనంతపురంలోని తమతోటి కాంగ్రెసు వాదులపై సాగిస్తున్న ప్రచారమే అవుతుంది తప్ప సరికాదని కాదన్నారు

కేరళలో కమ్యూనిస్టు పార్టీని బలపర్చకోటానికి ప్రభుత్వయంత్రాన్ని ఉపయోగిస్తున్నారని ప్రతిపక్షాలవారు చేసిన పక్షపాతధోరణి తప్పుగా కేరళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేను ఎలుగెత్తి చాటటానికి సిద్ధంగా వున్నాను అని శ్రీ ఘోష్ చెప్పారు.

కేరళలోని ప్రతిపక్షాలవలె ఇతర రాష్ట్రాలలో మా పార్టీ వ్యవహరించటం లేదు. బెంగాల్‌లోనూ, ఆంధ్రలోనూ మా పార్టీకి కలిగిన ఏకరూప తిక్కువ కాదు. అయినప్పటికీ, మా ప్రవర్తనకు, కేరళలో కాంగ్రెసు ప్రవర్తనకు ఎంత తేడా వుందో చూడండి.

కమ్యూనిస్టు ప్రభుత్వంహయాంలో లాఠీచార్జీలు, తుపాకి కాల్పులు జరగటం విచారకరమేనని, ఇకముందు ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా నివారించడానికి కమ్యూనిస్టు ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తుందని శ్రీ ఘోష్ చెప్పారు.

తాండూరు గని కార్మిక సంఘం వార్షిక సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 19

తాండూరు బొగ్గుగని కార్మిక సంఘం వార్షిక సమావేశంలో హిందూ మజ్దూరుసభ నాయకుడు శ్రీ బి ఎస్. మహేశ్ సింగ్ ప్రసంగిస్తూ, ఒక పరిశ్రమలో ఒకే యూనియన్ అనే సూత్రాన్ని అమలు జరపడం కోసం వివిధ ట్రేడ్ యూనియన్ల నాయకులూ అఖిల భారత స్థాయిలో కాని, కనీసం ఆంధ్ర స్థాయిలోకాని సమావేశమై ఒక నిర్ణయానికి రావాలని సూచించారు.

తాండూరు గనులు సింగరేణి గనులలో అంతర్భాగం. సింగరేణిలో ఎఐటియుసి అధ్యక్షత్వన కలసంఘంలో పదిహేనువుంది వున్నారు. తాండూరులో 2900 మంది వున్నారు.

కార్మికోద్యమంలో నాయకులు పెంపొందే సమస్యను శ్రీ మహేశ్ సింగ్ ప్రస్తావించి కార్మికులకు పరిశ్రమలో భాగస్వామ్యం వుండాలంటున్న ప్రభుత్వం కార్మికులలోంచే నాయకులు తయారవుతూ వుంటే వారిపై కన్ను తీర్చుకొంటున్నదని విమర్శించారు.

ఈ సంకల్పరాహిత్యానికి శ్రీ మహేశ్ సింగ్‌ను అధ్యక్షుడుగాను, శ్రీ రాజమల్లు (ఎం. ఎల్. ఎ)ని కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు. (వి. వి.)

డెయిలీ న్యూస్ పత్రికా కార్మికుల సమ్మె నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 19

సికింద్రాబాద్ నుంచి వెలువడే ఇంగ్లీషు దినపత్రిక డెయిలీన్యూస్‌లో పనిచేసే కార్మికులు ఆగస్టు 25 నుంచీ సమ్మెచేయడానికి నిర్ణయించారు.

తమ భత్యాలు పెంచాలనీ, సెలవు సౌకర్యాలు కల్పించాలనీ, సంపాదక విభాగంలో ఇద్దరినీ ప్రెస్సు విభాగంలో ఇద్దరినీ యజమానులు తొలగించడం అక్రమం కనుక వారిని తిరిగి పనిలోకి తీసుకోవాలనీ వీరు కోరుతున్నారు.

ఈ సమస్యలపై కన్సీలియేషన్ ప్రయత్నాలు యజమానుల వైఖరి మూలంగా విఫలమయ్యాయి.

ఏకపక్షంగా పత్రికలు వస్తున్నాయి. కనుక పోలీసు సహాయం కావాలని మేనేజింగు ఎడిటరు శ్రీ ఎం. ఆర్. చారి కోరగా నిన్న మధ్యాహ్నం ఒక లారీ నిండా పోలీసులు వచ్చారు. సీఐటీయు కార్మికుల పక్షాన ప్రశ్నలు వేస్తున్నారు. ఈ పత్రికలో సుమారు 60 మంది కార్మికులు పనిచేస్తున్నారు. (వి. వి.)

ఢిల్లీ - మాస్కో పరస్పర విమాన మార్గం ప్రారంభమైన తరువాత తొలిసారిగా ఆమోదాన రష్యా విమానం ఆగస్టు 19 న ఢిల్లీకి చేరింది.

రేడియో

శుక్రవారం - ఆగస్టు 22

విజయవాడ

ఉదయం : 7-15 బెజవాడ వినాయకరావుచౌదరి; మధ్యాహ్నం: 1-30 శాస్త్రీయ సంగీత్; 2-20 హైద్రాబాదునుండి రిలే; సాయంత్రం : 5-15 గ్రామస్థులకు-స్త్రీల కార్యక్రమము, పిటిని ఎదుర్కోవాలి: చీడపురుగులు, వరలక్ష్మీవ్రతము, ఊరిబాని మొక్కటము; 7-15 గ్రామస్థులకు పిల్లల కార్యక్రమము (ఆకెట్ల గ్రామము నుండి), 7.30 ద్వారం వెంకటస్వామి నాయుడు : వయొలిన్, ద్వారం మంగతాయారు : వయొలిన్, సుద్రాన్ ఎ. ఇల్లన్ : మృదంగం (చుద్రాన్‌నుండి రిలే); 9-15 శాస్త్రీయ (నాటిక); 9-30 గీతావళి; 9-50 బెజవాడ వినాయకరావు చౌదరి; 10-30 సమాప్తి.

హైద్రాబాద్

ఉదయం : 7-15 వి. వి. నీలారాయ్ : వీణ; మధ్యాహ్నం : 12-30 భజన్, గీత్; 1-45 విరామసంగీతము; 2.0 శాస్త్రీయసంగీత్; 2-20 ఉ. పా. విద్యార్థులకు, అగ్నేయానియాలో ప్రజాస్వామ్యమునకై జరిగిన పోరాటాలు : ఫిలిఫైన్స్‌లో ప్రసంగము; సాయంత్రం : 7-30 చుద్రాన్‌నుండి రిలే; 9-30 గీతావళి ; అన్. పాను మంతరావు; 10-0 ఇంగ్లీషుపాఠ్యాన్: వయొలిన్ 10-30 సమాప్తి.

మద్రాసు (బి)

ఉదయం: 7-15 వాద్యసంగీతము; మధ్యాహ్నం : 1.0 గీతమాలిక; 1.40 గీతమంజరి; 2.0 ఆకాశవాణి కళాకారులు; 2.20 ఉ. పా. విద్యార్థులకు; 2-50 (విజయవాడ నుండి రిలే); 3.0 మా. పా విద్యార్థులకు; సాయంత్రం : 5-30 హిందూస్థానీసంగీతము: 6-15 గ్రామస్థులకు స్త్రీల కార్యక్రమము; 7-15 గ్రామస్థులకు; 9-40 గానలహరి; 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, ఆగస్టు 20

బేరియం : పొట్లం	108	12 0
మూట	108	12 0
నవరసు	73	8 0
కెండి : 100 తులములు	172	8 0
తులము	1	14 0

మధ్యాహ్నం గం 1 వరకు

ధాన్యం ధరలు

24 నెంబరు కొత్తది	28	0 0
కంకణన్నాలు	26	8 0
12 నెంబరు	26	0 0
అక్కుల్లు	25	8 0
తమలపు	25	0 0
కొనాయిలి	25	0 0

బియ్యం ధరలు

24 నెంబరు (కొత్తది)	రు. 70	0 0
కంకణన్నాలు	62	0 0
12 నెంబరు	59	0 0
అక్కుల్లు	58	0 0
తమలపు	58	0 0
కొనాయిలి	57	8 0

ఆవరాల ధరలు

మిరపకాయలు 240 పౌ॥	48	0 0
రంగు	46	0 0
వల్లకాయలు (మాగాణి)	60	0 0
పచ్చకాయలు 280 పౌ॥	51	0 0
పప్పుమెరపలు (మెట్టది)	59	0 0
,, (మాగాణి)	48	0 0
,, (పంగాలు)	44	8 0
పసియాలు (90పౌనులు)	25	0 0
ఉలవలు	44	0 0
ఆవనూనె	45	0 0
కంచుజార (ఉయ్యూరు)	104	8 0
కొబ్బరినూనె దబ్బా	84	0 0
కిల్లలి గుణపు 10-8-0	12	8 0
బెల్లం ,, 8-12-0	6	0 0
మిర్చి ,, 16 0-0	18	8 0
పసుపుకొమ్ము ,, 2-4-0	2	6 0
చింతపండు ,, 5-0-0	6	8 0
నువ్వులనూనె ,,	83	0 0
కేరళకు పత్తి 117 పౌ		
జర్గన్యాకేట	66	4 0
బోనాడ	67	0 0
నూలు మలుపు	17	8 0
,, కోర్ 160 పౌనులు	20	12 0
కొబ్బరికాయలు 1000 పాత	190	0 0
కొబ్బరి 100	100	4 0
డిటో ఫార్వర్డు ఆగస్టు	98	12 0
తవుడు	9-0-0	10 0 0

వరంగల్లుజిల్లాలో కలరా

హైద్రాబాద్, ఆగస్టు 19

వరంగల్లుజిల్లా వరంగల్లు, వరంపూర్ తాలూకాల్లో కలరా వ్యాపించింది. వరంగల్లు తాలూకాలో ఇది ఇంతవరకు 124 మందికి సోకింది.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో కేరళ ప్రభుత్వానికి ఆంధ్రుల జేజేలు

జాతీయజెండాలతో అరుణపతాకాలతో ఊరేగింపులు, ఉత్సవాలు

సాత్తుల్లాపోట, ఆగస్టు 15

వీరాదళ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో సాత్తుల్లాపోట పట్టణ కమ్యూనిస్టు కమిటీ, పంచదార ఫ్యాక్టరీ కార్మిక సంఘం, వెంకటమిల్లుల కార్మిక సంఘం, రజక, చేనేత, మత్స్య పారిశ్రామిక, మునిసిపల్, మిల్లు కార్మిక సంఘాలు, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యాన ఉదయం 2 వేలమందితో ఊరేగింపు జరిగింది. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. గ్రామంలో అనేకచోట్ల ఎర్రజెండాలు ఎగురవేయబడ్డాయి.

రాత్రి శ్రీ వి. నారాయణమూర్తి గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ మూర్వాసుల నుబ్బారావు (ఎం. ఎల్. ఎ.), శ్రీ పారంగుశరహీలరావుగార్లు మాట్లాడారు.

సాత్తుల్లాపోటలో రెండు మండల కాంగ్రెసులున్నప్పటికీ, స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం ఈ మధ్య మునిసిపల్ ఎన్నికలలో పెట్టినగ్రామ సేవాసంఘం ఆధ్వర్యాన జరుపబడింది. గ్రామ సేవాసంఘంవారు ఉదయం ఊరేగింపు, రాత్రి బహిరంగసభ జరిపారు.

గుంటూరు

గుంటూరు నంగడిగుంటలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన పతాకావిష్కరణ, ఊరేగింపు జరిగాయి. బాలురకు ఫలహారాలు పంచిపెట్టారు. రాత్రి శ్రీ కోటిరెడ్డి (కౌన్సిలర్) అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కేసులక్ష్మి క్రిష్ణన్ ఉపన్యసిస్తూ భారతదేశంలోని ప్రజాస్వామికవాదులంతా కేరళకమ్యూనిస్టు ప్రభుత్వానికి అండగా నిలబడవలసిన అవసరాన్ని వివరించారు తరువాత సంగడిగుంట దళంవారు 'శాంతి' నాటిక ప్రదర్శించారు.

స్వతంత్ర వినోదోత్సవ సందర్భమున గుంటూరు మునిసిపల్ ఆఫీసుపైన, మునిసిపల్ కూరగాయల మార్కెట్ పైన వైస్ చైర్మన్ శ్రీ కనపర్తి నాగయ్యగారిచే జాతీయజండాఎగురవేయబడింది.

గుంటూరు మునిసిపల్ ఆఫీసుపై వైస్ చైర్మన్ శ్రీ కనపర్తి నాగయ్య జాతీయ పతాకం ఎగురవేశారు. స్కూలు పిల్లలకు, ప్రేక్షకులకు మిఠాయిలు పంచిపెట్టారు. తదనంతరం మున్సిపల్ కౌన్సిల్‌హాల్లో శ్రీ తోలూపాటి గాంధీ నాథరిగారు జేనేటి బిందు ఏర్పాటు చేశారు.

రాజమండ్రి

రాజమండ్రి జట్టు, బండ్ల కార్మిక సంఘాల సంయుక్త యాజమాన్యాన 100 బండ్లతో పురవీధులగుండా ఊరేగింపు జరిగింది. జీడాన్, లెబనాన్ నుండి అంగ్లో-అమెరికన్ వైశ్యాలు వైదొలగాలి. ప్రపంచశాంతి వర్ధిల్లాలి. స్వతంత్ర భారతివర్ధిల్లాలి. కేరళ పరిపాలనలో కేంద్రప్రభుత్వం జోక్యం కూడదని నినాదాలు ఇచ్చారు.

సాయంకాలం శ్రద్ధానందఘాట్‌లో కాంగ్రెస్‌యాజమాన్యాన, అన్నపూర్ణమ్మ జేనేటాకోట్‌లో కమ్యూనిస్టుపార్టీ యాజమాన్యాన, జాంపేట మార్కెట్‌లో ప్రజాసోషలిస్టుపార్టీ యాజమాన్యాన బహిరంగసభలు జరిగాయి.

ఆల్‌కాట్‌తోట మిడిల్ స్కూలులో శ్రీ జస్. బాలాజీదాస్‌గారి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవ సభ జరిగింది.

స్కూలు విద్యార్థులు వినోద ప్రదర్శనలు చేశారు.

ఏలూరు

ఏలూరు కళాక్షేత్రంలో మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి వి. విమలాదేవిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఎ. సర్వేశ్వరరావు, విజయవాడ మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ టి. వెంకటేశ్వరరావు గార్లు ఉపన్యసించారు.

కాంగ్రెసువారు తరచివి అసత్యాలను కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఎలా అమలు చేస్తూంటో వివరించారు. కేరళపై భారత ప్రధాని పాక్షిక దృష్టితో చేసిన ప్రకటనలకు అసమ్మతిని తెలియజేశారు. వీరవాసం

పంగోలు

పంగోలులో పట్టణ సోషలిస్టు పార్టీ యాజమాన్యాన స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. సభకు డాక్టర్ టి.వి.యల్. నారాయణ ఎం.ఎల్.ఏ. గారు అధ్యక్షత వహించారు. శ్రీ మాదాల నారాయణస్వామి గారు ఉపన్యసించారు. కేరళలో కమ్యూనిస్టు మంత్రివర్గం చేసిన ప్రజోపకరమైన సంస్కరణలను వివరించారు.

రేరుపుండల మంత్రి బ్యాండు వాయిద్యాలతో కీలుగుర్రపు ఆటలతో ఊరేగింపుజరిపారు.

పంగోలు మునిసిపల్ అధికారులు కాంగ్రెసువారు వేసిన వేషగా ఉత్సవాలు జరిపారు.

పిడుగురాళ్ళ

పిడుగురాళ్ళలో ఊరేగింపు, గాంధీజీ పూజ జరుపబడ్డాయి. పూజకు పుమూరు వెయ్యిమంది హాజరైనారు. పంచాయితీవారు ఫలహారాలు పంచిపెట్టారు. విద్యార్థినులు భరతనాట్యం చేశారు.

గన్నవరం

గన్నవరం తాలూకా ఆఫీసు, గ్రామ పంచాయితీ ఆఫీసు, స్థానిక హైస్కూలు భవనాలపై జాతీయ పతాకాలను ఎగురవేశారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

మధ్యాహ్నం తాలూకాఆఫీసు ఆవరణలో జాతీయ జండా ప్రతిష్ఠాపన చేయబడింది. తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంపై జాతీయ జండా, ఎర్రజండాలు ఎగురవేయబడ్డాయి.

మోతడక

గుంటూరుతాలూకా మోతడక గ్రామ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బ్యాండు వాయిద్యాలతో వూరేగింపు జరిగింది. సంబూద్రిపాడ్ మంత్రివర్గం పతిల్లాలని నినాదాలు ఇచ్చారు. తరువాత బహిరంగ సభ జరిగింది. శ్రీ కొర్లగుంటి వెంకయ్య గారధ్యక్షతవహించారు. తాలూకా పార్టీ నాయకులు శ్రీ గుర్రం కోటయ్యగారుపన్యసించారు.

కూచిపూడి

కూచిపూడిలో మైలవరం సంఘం వారు ఎర్రజెండా ప్రతిష్ఠించి, కారంబూంది కొబ్బరి ముక్కల ఫలహారాలు పంచిపెట్టారు.

కురుమద్దాలి

కురుమద్దాలిలో గ్రామస్థులంతా కలిసి స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొన్నారు. బహిరంగసభకు శ్రీ పుట్టగుంటి వెంకటసుబ్బారావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ గుళ్ళపల్లి రామబ్రహ్మం, యలమంచిలి వెంకటేశ్వరరావు, గుళ్ళపల్లి బాపయ్య, కోటేశ్వరరావు, కృష్ణమూర్తిగార్లు ఉపన్యసించారు.

సభాధ్యక్షుడు ఉపన్యసిస్తూ మన రాజ్యాంగానికి లోబడి గత పదహారు మాసాలలో కేరళ ప్రభుత్వం పని చేసిన సంవత్సరాలలో మిగతా ప్రభుత్వాలు చేయలేని ప్రజాహిత కార్యాలు చేసినదని, అట్టి ప్రభుత్వమీద పార్టీ పరులు చేసే దుష్ప్రచారమును నమ్మి కేంద్ర ప్రభుత్వం వారి పార్టీలకు అనుకూలంగా వ్యాఖ్యానించడం యిటువంటి ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు.

తరువాత పెద్దలకు, పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

పెదమూరు

తణుకు తాలూకా పెదమూరు గ్రామంలో ఎర్రజండా పిడి దీపాలకు, సామాన్ కోడియో, కేంద్రానికి శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు (ఎం. ఎల్. సి) ప్రారంభోత్సవము చేశారు. పాఠశాల బాల బాలికలకు పంచాయితీ అధ్యక్షులు శ్రీ కలిదిండి రామకృష్ణరాజు మిఠాయిలు పంచిపెట్టారు. రాత్రి శివాజీచిత్రకళ చేపడబడింది.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం పేరాలాంపేట యువజన సంఘంవారు జండా ప్రతిష్ఠాపన చేశారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

శ్రీమతి సి. హెచ్. సరోజినమ్మగారు ఎర్రజండా ప్రతిష్ఠించారు. తదనంతరం పిల్లలకు పప్పుబెల్లాలు పంచిపెట్టారు.

పేదలకు అన్నదానం చేయబడింది.

తాటిపాక కమ్యూనిస్టుపార్టీవారి ఆధ్వర్యాన జండా ప్రతిష్ఠాపన జరిగింది.

నిడదవోలు

నిడదవోలులో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు, మండల కాంగ్రెసు ఆఫీసులపై జాతీయ పతాకాలు ఎగురవేయబడ్డాయి. చాలా చోటులో అరుణ పతాకాలు ఎగురవేయబడ్డాయి. రాత్రి గాంధీ బొమ్మ దగ్గర పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. శ్రీ టి. విరన్నంగారు అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కుంచా సత్యనారాయణ, శ్రీ మారెళ్ల నరసింహారావుగార్లు ఉపన్యసించారు.

అనంతరం లక్ష్మీపురం తాలూకా తాలికుంట "కష్టజీవి" బుర్రకథ చెప్పారు.

నిడదవోలులో శ్రీ శ్రీనివాస పారిజన బాలికల పాఠశాల వజ్రోత్సవానికి ఆగస్టు 15 న ప్రారంభోత్సవం జరిగింది.

నిడదవోలు రిక్షావర్కర్సుయూనియన్, హోటళ్ళ వర్కర్సు యూనియన్, పంచాయితీ వర్కర్సు యూనియన్ వారు, యువకులు, అరుణపతాకాలు ఎగురవేశారు.

నెల్లూరు

నెల్లూరు సర్వోదయ హోటలులో పట్టణంలోని కండరకు నూకపప్పుబెల్లాలు పంచిపెట్టారు.

సాయంత్రం బహిరంగసభ జరిగింది. సభకు వెయ్యిమంది వచ్చారు. అతిథులకు శ్రీ ఆంజనేయులు గుప్తగారు మిఠాయిలు పంచారు.

నాగాయలంక

దివితాలూకా నాగాయలంకలో అన్ని రాజకీయ పార్టీలవారు స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు. బ్యాండు వనూలుచేసి కొబ్బరిముక్కలు, బూందీ వగైరా పదార్థాలు అందరికీ పంచిపెట్టారు.

చిట్యాల

చిట్యాల గ్రామములో జాతీయ నాయకుల చిత్రాలను బ్యాండు వాయిద్యములతో ఊరేగించారు. పంచాయితీవారు బాలబాలికలకు పెన్సిళ్ళు, ఫలహారాలు పంచిపెట్టారు. బోర్డు పాఠశాల భవనంలో సభ జరిగింది.

పేరుకలపూడి

తెనాలి తాలూకా పేరుకలపూడి గ్రామములో 400 మంది బాలబాలికలతో ఊరేగింపు జరిగింది.

గార్ల

గార్ల పట్టణంలో యువకులు అరుణ పతాకాలతో ఉదయం 6 గంటలనుంచి ఊరేగింపు జరిపారు. కేరళ ప్రభుత్వాన్ని ప్రజలంతా బలపర్చాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని నినాదాలిచ్చారు.

కస్తల

పత్తేపల్లి తాలూకా కస్తలగ్రామ కమ్యూనిస్టుపార్టీవారి ఆధ్వర్యాన వూరేగింపు, బహిరంగసభ జరిగాయి. తాలూకా కమ్యూనిస్టునాయకులు శ్రీ పుత్తుంబాక వెంకటపతిగారు ఉపన్యసించారు. తరువాత 'సల్మాటియుద్ధం' బుర్రకథ చెప్పబడింది.

హంసవరం

తుని తాలూకా హంసవరంలో మెయ్యిగుండి వంద గుర్రాలతో, బ్యాండు మేళాలతోనూ, గాంధీజీ పటంతో జాతీయ పతాకాలతో ఊరేగింపు జరిపారు. పిడప గ్రామ చాపడివిద్దతినబంగారాలు పంచిపెట్టారు. సాయంత్రం గ్రామ చాపడివిద్ద బహిరంగసభ జరిగింది.

కొత్తగూడెం

సింగరేణి కాలరీస్ యూనియన్ ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి. సాయంత్రం పెద్ద సభ జరిగింది. శ్రీ జి. బాబయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పర్సా సత్యనారాయణ ప్రసంగించారు.

మరికొన్నిచోట్ల

స్వాతంత్ర్యదినోత్సవాలు కుత్రింపబడ్డాయి.

బరకపురం, జాగాన్జుపాకర్ బెల్లూరుజిల్లా వెంకటగిరి, తాళ్ళపల్లి, కొత్తూరు, ఖమ్మంజిల్లాపైరా, సూర్యపేట తాలూకా జానకిపురం, మరికొన్ని.

హనుమంతరావు కమిటీ సిఫార్సులన్నీ అమలుజరపాలి

ప్రదేశ్ జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రకటన

హైద్రాబాద్, ఆగస్టు 18

హనుమంతరావు కమిటీ సిఫార్సులన్నింటినీ వెంటనే అమలుజరపాలని కోరుతూ జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఆంధ్ర శాఖవారు నేడొక ప్రకటన చేశారు. ఈ సిఫార్సులను అమలుజరిపించే విషయమై ప్రభుత్వంతో సంప్రతింపులు సాగించడంలోనం ఆంధ్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిలు, హిందీ సద్దారుసభల వారితో తాము కూడా కలిసివస్తామన్నారు.

హనుమంతరావు కమిటీ సిఫార్సులపై ఆంధ్ర ప్రభుత్వం అనుసరించిన వైఖరిని హైదరాబాద్ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశంలో తీవ్రంగా ఖండించారు.

సమావేశానికి శ్రీ కె. ఎల్. నరేంద్ర అధ్యక్షత వహించారు. శ్రీ వి. హనుమంతరావు, అబ్దుల్ ఖుద్దూస్, అమలూర్‌రావు, పి. లక్ష్మీదాసుగార్లు ఉపన్యసించారు.

ప్రభుత్వోద్యోగులకు సౌకర్యం కల్పించే విషయంలో వివక్ష చూపించారనీ, ఉద్యోగులందరినీ ఖాయపరచాలనీ, అరు రూపాయల నగదు భత్యాన్ని కూడా ఇవ్వాలని వారుకోరారు.

శ్రీ మగ్దుం హర్షం

ఎ. ఎస్. టి. యు. సి. వారు చేసిన ఈ ప్రకటనకు హర్షం తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మగ్దుం మొహియుద్దీన్ నేడొక ప్రకటన చేశారు. ప్రభుత్వ శాఖల పనివారు తమ సమ్మె నోటీసులో పేర్కొన్న అంశాలను ఈ విధంగా అన్ని ట్రేడ్ యూనియన్లవారు బలపరుస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం ఆ కోర్కెలను మన్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హనుమంతరావు కమిటీ సిఫార్సులపై ఆంధ్ర ప్రభుత్వం అనుసరించిన వైఖరిని హైదరాబాద్ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశంలో తీవ్రంగా ఖండించారు.

సమావేశానికి శ్రీ కె. ఎల్. నరేంద్ర అధ్యక్షత వహించారు. శ్రీ వి. హనుమంతరావు, అబ్దుల్ ఖుద్దూస్, అమలూర్‌రావు, పి. లక్ష్మీదాసుగార్లు ఉపన్యసించారు.

ప్రభుత్వోద్యోగులకు సౌకర్యం కల్పించే విషయంలో వివక్ష చూపించారనీ, ఉద్యోగులందరినీ ఖాయపరచాలనీ, అరు రూపాయల నగదు భత్యాన్ని ఇవ్వాలనీ లేని పక్షంలో ఈ నెల 27 న జరిగే సమ్మెలో తాముకూడా పాల్గొనవలసి వస్తుందనీ వివరిస్తూ తీర్మానం చేశారు. (వి వి)

మరణ సుంకాల రేట్లు తగ్గింపు

సెలెక్టు కమిటీ సిఫార్సులు

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఒక లక్షా యాభై వేలరూపాయల విలువగల ఎస్టేట్ల వరకు మరణ సుంకాల రేట్లు తగ్గించాలని లోకసభ సెలెక్టు కమిటీ వారు మరణ సుంకాల సవరణ బిల్లుపై నివేదికలో తెలియజేశారు.

యాభైవేల రూపాయల ఆస్తుల వరకు సుంకం విధించకుండా మొదటి బిల్లులో యిచ్చిన మినహాయింపును సెలెక్టు కమిటీవారు యథాతథంగానే ఉంచారు. మొదటి యాభైవేల మీంచి తరువాత యాభైవేల వరకు ఆస్తులున్నప్పుడు అందుపై లోగడ విధించిన 6% రేటును 4%కు తగ్గించారు. ఆ తరువాత యాభైవేలపై ఉన్న రేటును 8% నుండి 6%కు తగ్గించారు.

మొదటి బిల్లులో పేర్కొన్న యితర దశల్లో రేట్లు గురించి సెలెక్టు కమిటీ ఏమీ చెప్పలేదు.

సెలెక్టుకమిటీ ఛైర్మన్ శ్రీ సి ఆర్. పట్టాభిరామన్ ఈ సిఫారసులను లోక్‌సభకు నేడు సమర్పించారు.

మాజీ మహారాజుల ఆధీనంలోని ఆస్తులను ఈ బిల్లునుండి కమిటీవారు మినహాయించారు. ఛార్జీపై మరణ సుంకాన్ని గాని సంవత్సర వాయిదాలపైగాని, ఎనిమిది అర్ధ సంవత్సర వాయిదాలపైగాని చెల్లించుకోవడానికి వీలుండాలన్నారు.

ఎస్టేట్లలో కొద్దిగాగాని, పూర్తిగాగాని, వ్యవసాయపు భూములుంటే వాటికికూడా ఈ సవరణ వర్తించేందుకు వీలుగా ఒక నిబంధన ప్రవేశపెట్టాలని, మిగిలిన సూచనలు చేశారు. రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు అవసరమైన తీర్మానాలను ఆమోదించిన తరువాత సవరణబిల్లు వ్యవసాయ భూములకు వర్తించేటట్లు నిబంధన ముసాయిదాను యివ్వాలని కోరారు.

శ్రీ ఎం. ఆర్. మసాని తమ భిన్నాభిప్రాయంలో యాభైవేలు, అంతకు ఆస్తులపై మరణ సుంకాలు విధించడం వ్యాయం కాదన్నారు.

శ్రీ బిమల్ కుమార్ ఘోష్ ప్రభాత్‌కార్లు తమ భిన్నాభిప్రాయం చెబుతూ సెలెక్టుకమిటీ రూపొందించిన బిల్లు అసలు బిల్లు ఉద్దేశ్యాన్నే ఎగురగొడుతున్నదన్నారు. ఆస్తుల మినహాయింపు పరిమితిని రు 50 వేలకు తగ్గించినప్పటికీ రేట్లన్నా తగ్గించకుండా వుంటే ఆదాయం తగ్గకుండా వుండేదన్నారు. రేట్లుతగ్గింపును వ్యతిరేకించారు. సమాజ నిర్మాణానికి ఇది ఎంత మాత్రం లోబడ్డదనన్నారు. పగిలక్షలు అంతకు మించిన ఆస్తులపై క్రమానుగతంగా ఎక్కువ రేట్లు విధించాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ హరిజన, గిరిజన, హరిజనక్రైస్తవ, వెనుకబడిన తెగల తులు, మిస్లీముల ఫెడరేషన ఏర్పాటుకై ఆయా తరగతులకు చెందిన ఆంధ్రప్రదేశ్ సంఘాల కార్యవర్గ సభ్యులు, శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులతో గూడిన ప్రత్యేక సమావేశము ఈ నెల 22 న సాయంత్రం 3 గం.లకు హైద్రాబాదులో జరుగును.

విజయవాడలో హిందీ పరీక్షలు

విజయవాడ, ఆగస్టు 20

దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాషా పరీక్షలు ఈ నెల 24 న ఆదివారం విజయవాడ గాంధీజీ మున్సిపల్ హైస్కూలులోను, ప్రవేశిక, విశారద పూర్వార్ధ-ఉత్తరార్ధ, ప్రవీణ పరీక్షలు యీనెల 23, 24, 25 తేదీల్లో యస్. ఆర్. ఆర్. కాలేజీలోను జరుగును. ఏ పరిస్థితులలోను పరీక్ష తేదీలలో మార్పు జరుగదు అని హిందీ ప్రచార మండలి కార్యదర్శి శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి ప్రకటించారు.

సభలు సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఎంప్లాయిస్ యూనియన్, కృష్ణాజిల్లాబ్రాంచి కార్యనిర్వాహకవర్గ సమావేశము ఆగస్టు 24 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు యూనియన్ ఆఫీసు (క్లైమాక్స్ టాకీసు వెనుక)లో జరుగుతుంది.

• • •

ఈనెల 25 న కన్నవరంలో కన్నవరం ఫ్యాక్టరీ కార్మికుల ఏరియా పంచాయితీ అధ్యక్షుల సమావేశం, 26 న వీరవల్లిలో వీరవల్లిఫ్యాక్టరీ కార్మికుల ఏరియా పంచాయితీ అధ్యక్షుల సమావేశం, 27 న ఉయ్యూరులో కన్నవరం తాలూకాలోని నాన్‌బ్లాక్ ఏరియా పంచాయితీ అధ్యక్షుల సమావేశం జరుగును. ఈ సమావేశాలు ఉదయము 10 గంటలనుండి సాయంకాలం 5 గంటలవరకు జరుగుతాయి.

• • •

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం యీ నెల 23, 24 తేదీలలో గుంటూరులోని రాష్ట్ర కార్యాలయంలో జరుగుతుంది.

RONUK
ఎలక్ట్రో ప్లేటింగ్
సాల్టులు
టిన్, టింక్, కాపర్, కాడ్మియం
బ్రాస్, నికెల్
RONUK INDUSTRIES LTD
BOMBAY - 18.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, దుగ్గిరాల పంచాయితీ

ఈ క్రింద వివరించిన పనిని చేయుటకు సీల్డు టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టరులు దగ్గరనుండి ది 29.8.1958 సాయంత్రము 4 గంటలవరకు ఈ దిగువ సంతకము చేసినవారిచే తీసికొనబడును. అదే తేదీ సాయంత్రం 4-30 గంటలకు టెండర్లు పరిశీలించబడును. ప్రతి టెండరుతో డిపాజిట్ కట్టిన రశీదు జతపరచ వలయును. టెండరు వివరములు, తదితర షరతులు ఆఫీసు పనివేళలు కాలములో తెలిసికొనవచ్చును.

మునసబు బజారుకు సిమెంటు కాంక్రీటు షెడ్ కట్టుట (రోడ్డు) చేయుట :

ఎస్టిమేటు మొత్తం రు. 5,400/-
డిపాజిట్ మొత్తం రు. 270/-

(సం) ఎ. పాపయ్యశెట్టి, బి.ఎ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
దుగ్గిరాల పంచాయితీ, ది 19-8-58.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా కొలకలూరు పంచాయితీ ఆఫీసులో యీ దిగువ పనులకుగాను 30-8-58 తేదీ సాయంత్రం 4 గంటల వరకు సీలుచేయబడిన టెండర్లు అంగుళాలతో 5 గంటలకు తెరవబడును. వివరములు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకోవచ్చును.

పని వివరము	పని విలువ	డిపాజిటులనిన ధరావతు
1. బడిపాలెం గ్రామంలోని మోటరింగు చేయుట.	రు. 1070/-	రు. 50/-
2. కృష్ణవారి పథకాలపుండి కేతిరెడ్డి పుల్లారావుయ్య యింటివరకు సిమెంటింగు చేయుట.	రు. 1850/-	రు. 95/-
3. కృష్ణవారి బజారు మెటలింగు చేయుట	రు. 1200/-	రు. 60/-
4. G. H. రోడ్డుపుండి కొలకలూరు రత్నం యింటివరకు మెటలింగు చేయుట:	రు. 1080/-	రు. 55/-
5. కొంగరోడ్డు G. H. రోడ్డు నుండి అనీలు వైపుపున్న కాం. వి కలుపుకొని మెటలింగు చేయుట	రు. 1890/-	రు. 95/-
6. అనుప్పలూరు [illegible] మెటలింగు చేయుట.	[illegible]	రు. 30/-

(సం.) కె. వెంకట సుబ్బయ్య,
కార్యనిర్వాహకోద్యోగి.

సైన్యాల ఉపసంహరణకు షరతులు పెట్టడం అక్రమం

లోక్ సభలో ప్రధాని నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 19

లెబనాన్, జోర్డాన్‌నుండి అమెరికన్, బ్రిటిష్ సైన్యాలు ఎలాంటి షరతులు లేకుండా వైదొలగేంత వరకూ శాంతి లేదు, సమస్యా పరిష్కారానికి అనుకూలతలూ లేవని నేను ప్రధాని నెహ్రూ లోక్ సభలో మాట్లాడుతూ తెలియజేశారు.

విశేషాంధ్ర వ్యవహారాలపై నేను లోక్‌సభలో చర్చను ప్రారంభిస్తూ ప్రధాని నెహ్రూ ప్రకటించారు.

విశాఖ ఉపకల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన తీర్మానాలు ఈ ప్రధాన విషయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన అన్నారు. విశేష సైన్యాల ఉపసంహరణను మరకులు పెట్టడం సరియైనపద్ధతి కాదన్నారు.

నెహ్రూ ప్రసంగాన్ని విందానికి వచ్చిన ప్రేక్షకులతో నేను లోక్‌సభ గ్యాలరీలన్ని నిండిపోయాయి.

న్యూయార్క్‌లోని విశాఖ అసెంబ్లీ తీర్మానంలో విభిన్నకోణాల ప్రతినిధుల మధ్య తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. కాని పశ్చిమాసియాలో ఇందుకు సంబంధించిన కేళాలను ఎక్కువగా సంప్రదించుకున్న ప్రాధాన్య పోవడం లేదు. అందువల్లనే ప్రపంచ రాజకీయాల్లోనూ, అంతర్జాతీయ వ్యవహారాల్లోనూ కాస్త్రికత లోపించింది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

పశ్చిమాసియా కేళాలకు ఆర్థిక సహాయం చేస్తామని అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ చెప్పిన విషయాన్ని తాను సంతోషిస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు. అయితే ఇంత మాత్రాన అక్కడ నేడున్న ప్రధానమైన రాజకీయ సమస్యను అవతలికి నెట్టడానికి వీలులేదు. రాజకీయ దృక్పథం సరిగా వుంటేనే ఆర్థికసహాయం ఉపయోగ పడగలదు. పశ్చిమాసియా సమస్య పరిష్కారం కావడానికి పశ్చిమాసియా దేశాల సహకారం, సహకారం వుండితీరాలని ప్రధాన మంత్రి పేర్కొనారు.

పశ్చిమాసియా సమస్యలను మిలిటరీ దృక్పథంతో పరిష్కరించడానికి ప్రయత్నం జరగడమే అశాంతానికి శ్రీ నెహ్రూ వెలిబుచ్చారు. తరతరాలుగా అక్కడ ప్రజలను అణచివేయడంద్వారా, పరిష్కరించగలమనే ఆలోచన వుండరాదన్నారు. ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించడంద్వారా రాజకీయ సమస్యను త్రోసిపుచ్చగలమని భావించడం పొరబాటన్నారు.

విశాఖలో వైశాఖ ప్రాతినిధ్యం యివ్వకుండా వ్యవహారాలను కొనసాగించ గలమనే భ్రమలు కూడా కొందరికి గలవని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

భారత-పాకిస్తాన్ సమస్యలు

ఆ తరువాత శ్రీ నెహ్రూ భారత పాకిస్తాన్ సమస్యలనుగురించి ప్రస్తావించారు. సరిహద్దు సంఘటనలను గురించి చర్చించేందుకు బహుశా ఆగస్టు 31 న తేదీన ఉభయ ప్రభుత్వాల కార్యదర్శుల సమావేశం కావచ్చునని ప్రధానమంత్రి తెలియజేశారు.

పాకిస్తాన్ ప్రధాని శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ తనకు వ్యక్తిగతంగా వ్రాసిన లేఖలో తెలిపిన విషయాలనూ, కరాచీలో పత్రికా గోష్ఠిలో వెలిబుచ్చిన అభిప్రాయాలనూ గల పరస్పర వైరుధ్యాలను కూడా శ్రీ నెహ్రూ వివరించారు.

క్రిమినల్ ప్రొసీజరు కోడ్ సవరణ బిల్లును లోక్ సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

శ్రీ ఎస్. ఎల్. ప్రొసీజరు కోడ్ సవరణ బిల్లును నేడు లోక్‌సభలో స్వల్ప చర్చానంతరం ఆమోదించారు.

జమ్మూ, కాశ్మీర్ - భారతదేశాల మధ్య సమస్య అరస్టుల, సోదాల కారణంగా ఉభయతారా అనుకూలమైనదానికోసం రాష్ట్రపతి లోగడ జారీ చేసిన ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లును ఇప్పుడు ప్రవేశపెట్టారు.

ఎ. కె. గోపాలన్

(ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు)

ఎక్కడ కోరాడు. సామ్రాజ్యవాదులతో కలిసి పుండిచేరి కుట్రలు జరుపుతు ప్రయోజనం వుంటుందని భావించడం కేవలం భ్రమమాత్రమే నన్నారు. చరిత్రలోని ప్రతి దిక్కుదశలోనూ, మన ప్రయోజనాలకు, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు ఘర్షణ తప్పదన్నారు. మన ఆర్థిక విధానాన్ని దెబ్బతీయడానికి మనం శాంతిని కాపాడుకోవడం కాంక్షించుకున్నాం. నలిపివేయబడుతున్న తమ సామ్రాజ్య అవసరాలను కాపాడుకోవడానికి వారికి మనకు ప్రమాదం అవసరం. మనం అన్ని దేశాలతోనూ పరస్పర లాభదాయకమైన వ్యాపార సంబంధాలు వుండాలని కోరుకుంటాం. కాని వారు ఇతర దేశాల సంపదను అక్రమంగా దోచుకోవడానికి గుత్తివ్యాపారం కావాలని కోరుకుంటారు. మనకు స్నేహం, సహృద్భావం కావాలి. వారికి ఘర్షణలు, ద్రోహాలు కావాలి. మనకు వంసల కావాలి. వారికి అక్రమ దోపిడీ, పరాయిపాలన కుట్రలూ అవసరం.

భారత - పాకిస్తాన్ సరిహద్దు ఘటనలను గురించి చర్చించడంకోసం పార్టీ ప్రధానిని శ్రీనెహ్రూ కలుసుకోవడానికి శ్రీ గోపాలన్ తన హక్కును ప్రకటించారు. మన శాంతి విధానాన్ని వివరించండి. కాని భారతదేశానికి సంబంధించిన ఒక్క అంగుళం భూమినికూడా పాకిస్తాన్‌కు వదలిపెట్టడానికి సిద్ధపడకండి. ఈ విషయంలో ఖచ్చితమైన వైఖరి అవలంబించండి" అని శ్రీ గోపాలన్ ప్రధాని నెహ్రూను కోరారు.

నేటి సంక్షోభానికి ప్రధాన కారణం

జోధ్పూర్ ఆల్వా (శాంగ్రెసు - మైసూరు) మాట్లాడుతూ పశ్చిమాసియాలో పశ్చిమరాజ్యాలవారు ఇంకా తిష్టవేసి వున్నందుకే నేటి సంక్షోభ పరిస్థితు లు ఏర్పడినా యన్నారు. ప్రపంచంలో మూడు ముఖ్యమైన సంఘటనలు జరిగాయనీ, అవి రష్యా, చైనా, అరబ్ విప్లవాలనీ శ్రీ ఆల్వా అన్నారు. ఈ విప్లవాలను పశ్చిమ రాజ్యాల వారు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇకనైనా ప్రధానమైన పొరపాటని అన్నారు.

సింగపూర్‌లో అమెరికా యుద్ధనౌకలను కేంద్రీకరించ కావడాన్ని గురించి శ్రీ ఆల్వా ప్రస్తావించి, తమ సైనిక బలాన్ని ప్రదర్శించుకోవడానికే ఇలా అమెరికావారు చేస్తున్నారా అని ప్రశ్నించారు.

బాండుంగ్ సమావేశం ఏర్పాటుచేయండి

శ్రీ డి. సి. శర్మ (కాంగ్రెసు-పంజాబు) మాట్లాడుతూ బాండుంగ్ రాజ్యాల సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయడం అవసరమని ప్రధానినెహ్రూను విజ్ఞప్తి చేశారు.

శ్రీ కాళీసింగ్ (కాంగ్రెస్ - యు. పి) పశ్చిమాసియాలో ఆంగ్లో - అమెరికన్‌లు అనుసరించుతున్న విధానం వలన భారత దేశానికి ప్రమాదం ఏర్పడిందని హెచ్చరిక చేశారు. లెబనాన్‌లో అమెరికా సైన్యాలు, జోర్డాన్‌లో బ్రిటిష్ సైన్యాలు వున్నంత వరకూ మనకు ప్రమాదకరమే నన్నారు. భారత స్వాతంత్ర్యానికి అరబ్ దేశాల స్వాతంత్ర్యానికి సన్నిహితసంబంధం వలదన్నారు.

మహారాజ్ ప్రతాప్ సింగ్ (బరిస్పా) పాకిస్తాన్‌పట్ల భారత ప్రభుత్వం గట్టి వైఖరిని అనుసరించాలన్నారు.

రాజా మహేంద్ర ప్రతాప్ (స్వతంత్ర - యు. పి.) భారత - పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం జరిగేవరకూ, లేక రెండు దేశాలు మరల ఐక్యం అయ్యేంతవరకూ సరిహద్దు ఘర్షణలు వుండి తీరతాయన్నారు. దీనికంతకు మధ్యమార్గం లేదన్నారు.

ఆవాడ్య రంగా (కాంగ్రెసు - ఆంధ్ర) అరబ్ దేశాల విషయమై ఆచార్య కృపలానీ చెప్పిన విషయాలతో తాను ఏకీభవిస్తున్నానన్నారు.

శ్రీ ఆర్. కె. ఖాడ్లికర్ (స్వతంత్ర బొంబాయి) మాట్లాడుతూ బాండుంగురాజ్యాల శిఖరాగ్ర సమావేశం జరగడానికి భారతదేశం కృషి చేయాలన్నారు.

భూకమతాల బిల్లు వాగ్దానాలకు విరుద్ధం

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పున్నయ్య విమర్శ

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాదు, ఆగస్టు 19

గాంధీజీ, నెహ్రూల పేరిట కాంగ్రెసు గత పదహేనేళ్ళుగా చేసిన ప్రచారమంతటికీ ప్రస్తుత భూకమతాలబిల్లు పూర్తి విరుద్ధమని కాంగ్రెసుసభ్యులు శ్రీ కె. పున్నయ్యగారు నేడు విమర్శించారు.

భూకమతాల పరిమితి బిల్లుపై ఆంధ్ర శాసనసభలో నేడు చర్చ కొనసాగింది. కాంగ్రెసు సభ్యులు శ్రీ ఆర్. యస్. యస్. కొరమట్లాడుతూ, కమతాల నికరాదాయాన్ని లెక్కగట్టడానికి సంబంధించిన అరవ సెక్షన్, పెద్దపెద్ద కమతాలను తమ చేతికింద ఉంచుకోగోరే బడా భూస్వాములకు శ్రీ రామరక్ష అని అన్నారు. ప్రభుత్వం దగ్గర రికార్డులేవీ లేనప్పుడు, సరిహద్దులేని ఆదాయాన్ని ఎలా లెక్కగడతారో తెలియడంలేదన్నారు. పళ్ళతోటలపై ఆదాయంకూడా ఈ గరిష్ట పరిమితి నిర్ణయంలోకి ఎందుకు తీసుకోకూడదని ప్రశ్నించారు. గరిష్ట పరిమితి నిర్ణయంనుండి పెట్టుబడి పంకతో తోటలనుకూడా ఎందుకు మినహాయిస్తున్నారని ప్రశ్నించారు.

వ్యవసాయదారులపై వడ్డీవిషయంలో కానవసరి ఇప్పుడే నిర్ణయించాలన్నారు. న్యాయవర్గాల వృత్తిపై బిల్లులో ఏలా సూచనలు లేకుండా చూడాలని సలహా యిచ్చారు.

వ్యవసాయకూలీలు భూమిని కోరడమే లేదట

వ్యవసాయ కూలీలు అసలు భూమిని కోరడమేలేదని కాంగ్రెసు సభ్యులు శ్రీ కె. వి. వేమారెడ్డిగారన్నారు.

మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ పాలకొండ రంగారెడ్డిగారు కూడా బిల్లును బలపరుస్తూ మాట్లాడారు. భూమిని చిన్నచిన్న కమతాలుగా చీలకొట్టి పంచితే, ఆ పుచ్చుకున్నవారు "అనమస్థులూ, అకూర్యులూ" అయి ఆ కమతాలను అభివృద్ధిలోకి తేలేరన్నారు.

గరిష్ఠ పరిమితి చాలదట

స్వతంత్ర సభ్యులు శ్రీ నరసింహ అప్పారావుగారు మాట్లాడుతూ, రైతులు తమ బిడ్డలకు చదువులు, పెళ్ళిళ్లు మొదలయిన వాటికిందచేసే ఖర్చులను లెక్కలోకి తీసుకుంటే, నిజానికి ఇప్పుడు నిర్ణయిస్తున్న యీ 6400 రూపాయల గరిష్ట పరిమితి చాలదన్నారు. సెలెక్ట్ కమిటీ ఈ దృష్టితోనే దీనినిగురించి ఆలోచించాలన్నారు. తుంచదార ఫ్యాక్టరీల భూములు, దేవస్థానం భూముల విషయంలో గరిష్ట పరిమితి నుండి మినహాయింపులను తొలగించాలన్నారు.

శ్రీ అకలాపు లక్ష్మణదాసు (కాం) మాట్లాడుతూ గరిష్టప్రమాణం 6400 రూపాయలా, 7200 రూపాయలా అన్నది ప్రధానం కాదనీ, వ్యవసాయాదాయానికి ఒక పరిమితిని విధిస్తున్నారనేదే ప్రధాన సమస్యనీ, ఇందుకు రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారూ అభినందనీయులనీ అన్నారు. ఇప్పుడు నిర్ణయిస్తున్న గరిష్ట ప్రమాణం ఎక్కువ కూడా కాదన్నారు. కమ్యూనిస్టులకు రైతాంగంఅంటే నమ్మకంలేదనీ, వ్యవసాయ సంస్కరణల విషయంలో వారితో తాము ఏకీభవించ జాలమనీ అయన అన్నారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ ఆదినారాయణరెడ్డి గారు మాట్లాడుతూ పెద్దపెద్ద సమిష్టి వ్యవసాయ క్షేత్రాలుండబట్టే సోవియటు ఐశ్వర్యవంతమయి, రెండవ ప్రపంచ యుద్ధంలో విజయంసాధించిందనీ, పెద్దపెద్ద భూకమతాలుంటేనే ఉత్పత్తి, జాతీయ సంపదా పెరుగుతానీ అన్నారు ఖర్చుల క్రింద నూటికి యాభై వంతులు కాకుండా, అరవై వంతులు విడిచిపెట్టాలన్నారు.

పేరులోతప్ప అసలు పరిమితి శూన్యమే

స్వతంత్ర సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ, పేరులో తప్ప పరిమితి అనేది ఈ బిల్లులోలేదనీ విమర్శించారు. ఈ బిల్లుపట్ల ప్రజలు ఉత్సాహం చూపటంలేదనీ మంత్రిగారు అన్నారు. ప్రజలకు ఉత్సాహపరిచేది ఈ బిల్లులో ఏమున్నదని శ్రీ వావిలాల ప్రశ్నించారు.

భూస్వాములకు సంబంధించినంత వరకు వారి స్థితి యథాపూర్వంగా చెక్కుచెదరకుండా ఉంటుందన్నారు. ఈ బిల్లు వల్లతమకుమాత్రం ఒరగేది ఏమీలేదని ప్రజలకు తెలుసన్నారు.

మహాత్తర పైరుపోరాటంసాగించి సాధించుకున్న హైదరాబాదు వ్యవసాయ సంస్కరణ బిల్లులాగే ఆంధ్రలోనూ ఈ బిల్లు ఈ ప్రతిపాదన భూ స్వాముల మీదనే ఆధారపడుతోందన్న అభిప్రాయం తెలంగాణాప్రజల్లోనాటు కొంటుందని హెచ్చరించారు.

భూదాహాన్ని తీర్చడమూ, కమతాల విషయంలో ఇప్పుడున్న వ్యత్యాసాలను తొలగించడమూ భూ సంస్కరణల లక్ష్యమని ప్రణాళికా సంఘం తెలిపింది. కాని, ఆంధ్ర ప్రభుత్వ బిల్లు ఆలక్ష్యాలకు అనుగుణంగాలేదన్నారు. భూస్వాములకు 25 ఎకరాలదాకా వదిలిపెడితే పంపకానికి పదిలక్షల ఎకరాలు మిగులవలదన్నారు. హైదరాబాదుపట్టం అమలు జరగలేదని సాకుచెప్పడం సబబుకాదనీ, అలాంటప్పుడు దానిని ఖచ్చితంగా అమలు జరపేందుకు తగిన చర్యలు తీసుకోవడం భాధ్యంగా ఉండేదనీ అన్నారు.

శ్రీ పి. పున్నయ్య (కాం.) మాట్లాడుతూ, ప్రభుత్వం ఈ పాటి 'సోషలిస్టు బిల్లు'నయినా తెస్తున్నందుకు అభినందనీయులే అని అన్నారు. భూమిని పంచేటప్పుడు వ్యవసాయ కూలీలకూ, రీడవారికీ మాత్రమే ఇవ్వాలన్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి (సోషలిస్టు) మాట్లాడుతూ, ఈ బిల్లును వ్యవసాయ సంస్కరణల బిల్లు అని పిలవడం పొరపాటన్నారు. శ్రీ కళా వెంకటరావుగారు మాట్లాడుతూ వ్యవసాయదారుల పక్షం పలుకుతున్నప్పటికీ, ఆచరణలో నిజానికి భూస్వాములకే మేలు కలిగిస్తున్నారని విమర్శించారు.

శ్రీ కె. పున్నయ్య (కాం.) మాట్లాడుతూ కాంగ్రెసు పేర, గాంధీజీ నెహ్రూల పేర్లు చెప్పి గత పదిహేనేళ్లుగా చేసిన ప్రచారం అంతటికీ ఈ బిల్లు విరుద్ధమని ఖండించారు. దున్నేవానికే భూమి ఇస్తామన్నారు ఆనాడు. అలాంటి భూ పంపకం తమ లక్ష్యంకాదని అంటున్నారు ఈనాడు. ఇది అవగాహనాలోపం అని ఖండించారు. ఎవరో కొద్దిమంది స్వప్రయోజనాలకు పనికాని కలలుగనకుండా ఏ సంస్కరణా సాధ్యంకాదు. అలాంటప్పుడు అ కొద్ది మందికోసం, అశేష ప్రజానీకాన్ని నిరాశపరచ కూడదన్నారు.

మామిడి, కొబ్బరి మొదలయిన తోటలను, పళ్ళతోటలను వ్యవసాయ భూములుగా చూడడం సరికాదనీ, రాబడిని లెక్కలోకి తీసుకోవాలనీ ఆయన అన్నారు.

పరిమితులను నిర్ణయించడం విషయంలో రెవెన్యూడివిజనల్ ఆఫీసర్లకు అనధికారులు సహాయంచేసే ఏర్పాటు చేయడం బాగుంటుందన్నారు.

ప్రణాళికా సంఘం లక్ష్యాలు

శ్రీ యస్. వి. కె. ప్రసాద్ (కమ్యూనిస్టు-డెమోక్రాట్స్ పక్షం) మాట్లాడుతూ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికతొమ్మిదవఅధ్యాయంనుండి, ఏ. ఐ. సి. సి. పత్రిక 'ఎకనామిక్ రివ్యూ'లో శ్రీ జి. యల్. నందా రాసిన వ్యాసం నుండి ఉదాహరణలు చూపించి, భూమిలేని రైతులకు భూ వసతి కల్పించడమూ, భూకమతాల విషయంలో ఉన్న వ్యత్యాసాలను తొలగించడమూ యివే ప్రణాళికా సంఘం లక్ష్యాలన్నారు.

హైదరాబాదుపట్టం గురించి శ్రీ కందా రాస్తూ, ఒకవేళ పట్టా పత్రాలకోసం అనుకూలంగా అందులో పొందుపరుచుకున్నట్లు, ఆ అనుకూలతను తొలగించాలని అన్నారనీ శ్రీ ప్రసాద్ ఉదహరించారు. ప్రస్తుత బిల్లు ఆ అనుకూలతను తొలగించడం లేదు సరికదా, భూమి ట్రాన్స్‌ఫర్లకు అమ్మకాలకు కూడా ఇంకా ఎక్కువ అవకాశం కలిగిస్తున్నదన్నారు. భూమిని భూ స్వాముల చేతుల్లో అట్టిపెట్టడమే ఈబిల్లు లక్ష్యంలాగా కనబడుతున్నదన్నారు.

శ్రీ బి. శంకరయ్యగారు (కమ్యూనిస్టు - డెమోక్రాట్స్ పక్షం) మాట్లాడుతూ 6400 రూపాయల నికరాదాయాన్ని, 4800 రూపాయల మొత్తం రాబడిని గరిష్ట పరిమితులుగా ప్రణాళికా సంఘం నిర్ణయించిన దానికీ, 72000 రూపాయల పరిమితిని నిర్ణయిస్తూన్న ఈ బిల్లుకీ ఎంత వైరుధ్యం ఉందో స్పష్టమేనన్నారు.

శ్రీ కళా వెంకటరావుగారు తోడ్పాటు కల్పించుకొని 8600 రూపాయల గరిష్టపరిమితిని ప్రణాళికా సంఘం సిఫారసు చేసిందనడం పొరపాటన్నారు. దీని కొనసాగింపుకాగా ఉండాలనే మాత్రమే అన్నారన్నారు. గరిష్ట పరిమితులను నిర్ణయించడం ఆయా రాష్ట్రాలకే విడిచిపెట్టాలని ప్రణాళికలో కలదన్నారు.

ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించిన పరిమితులను ప్రణాళికా సంఘం వ్యతిరేకిస్తున్నట్లు "హిందూస్తాన్ టైమ్స్" పత్రికలో పడిన వార్తను గురించి శ్రీ యస్. వి. కె ప్రసాద్ ప్రస్తావించారనీ, కాని తమ ప్రతిపాదనలను ఆమోదిస్తూ ప్రణాళికా సంఘం సంతకాలతో వచ్చిన లేఖ తనవద్దవున్నదని శ్రీ కళా వెంకట్రావు అన్నారు.

శ్రీ వెంకటరావుగారు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు: "భూసంస్కరణల బిల్లును ప్రవేశపెట్టిన నాటి నుండి భూమిని అన్యాక్రాంతం చేయడాన్ని నిషేధిస్తామని కళా వెంకట్రావుగారు లోగడ అన్నారు. ఇప్పుడు "లేని ఇనుప మేలు పుతాను"ని తరుమాటను కూడా సవరించుకున్నారు" అని విమర్శించారు.

ఓంటో, ఆగస్టు 18

సెప్టెంబరు 28 న కెనాడా గడ్డ దిగే లోపున లెబనాన్‌నుండి అమెరికా సేనలను వైదొలగమని కోరడమూ నమస్కేలేదని లెబనాన్ ప్రస్తుత అధ్యక్షుడు కామిలీ చామూన్ నేటి రాత్రి ప్రకటించారు.

బొంబాయిశాసనసభముందు సంయుక్త మహారాష్ట్ర సమితి వలంటీర్ల ప్రదర్శనలు

బొంబాయి, ఆగస్టు 18

నేడు బొంబాయి శాసనసభ వాసకారు సమావేశం మొదలవగానే రెండు వేలమంది సంయుక్త మహారాష్ట్ర వలంటీర్లు శాసనసభ భవనానికి రెండు వందల గజాల అవల ప్రదర్శనలు జరిపారు.

సభా భవనానికి వచ్చే దారులన్నింటిని పోలీసులు చాలా బందోబస్తుతో కాపలాకాసి ప్రదర్శకులను అటకాయించారు. అహ్మదాబాదు కాల్పులకు నిరసనగా నినాదాలిస్తూ వచ్చిన ప్రదర్శకులు సభా భవనానికి రెండువందల గజాల అవల ఆగిపోయారు. శ్రీ డాంగే, తదితర సమితి నాయకులూ ప్రసంగించిన తర్వాత వారు శాంతియుతంగా వెళ్ళిపోయారు.

శాసన సభలో సంయుక్త మహారాష్ట్రసమితి, మహాగుజరాత్ జనతా పరిషత్తు సభ్యులు అహ్మదాబాదు కాల్పులపై వివరణ జరిపించాలని నినాదాలుచేశారు. స్పీకర్ శ్రీ కిలాభవనంలోకి రాగానే నినాదాలు సద్దుమణిగాయి.

అనంతరం ముఖ్యమంత్రి శ్రీ చవాన్ బొంబాయి రిజర్వు పోలీసు చట్టాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరింపజేసే బిల్లును ప్రవేశపెట్టినప్పుడు సభ్యులు తిరిగి అహ్మదాబాదు కాల్పులపై నిరసన తెలియజేస్తూ ప్రసంగాలు చేశారు.

శ్రీ వి. డి. దేశపాండే, జస్వంత్ మెహతా మున్నగు ప్రతిపక్షసభ్యులు ఈ రిజర్వుపోలీసులను రద్దుచేయాలనీ, వీరు అహ్మదాబాద్‌లో ప్రయోగించిన ఇళ్లల్లో జొరబడి ఆక్కడివారిపై దౌర్జన్యం చేసుకోవడానికి ఒడిగట్టారనీ అన్నారు. బిల్లుపై చర్చ రేపు కొనసాగుతుంది.

సమితివారి ఉద్యోగింపునకు మహిళలు నాయకత్వం వహించారు. వారిని పోలీసులు అటకాయించగానే ఎక్కడివారక్కడ కూలబడి కూర్చున్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ కేశ్ ప్రదర్శకులతో ప్రసంగిస్తూ, అహ్మదాబాదులో గుజరాతీలు ప్రారంభించిన పోరాటాన్ని సమితి భుజానికి ఎత్తుకుంటుందని చెప్పారు.

కేంద్ర సమితి కార్యవర్గం సమావేశమై ఉద్యమాన్ని ఎలా నడపవలెను అనుకు సహాయాన్ని గురించి ఆలోచిస్తుందన్నారు.

అనంతరమైతే సమితి శాసన సభ్యులు రాజీనామా ఇచ్చి సత్యాగ్రహోద్యమానికి నాయకత్వం వహించారన్నారు.

అమరవీరుల జ్ఞాపకార్థం చిహ్నాలను పెట్టి అహ్మదాబాదులోనే కాక బొంబాయిలోకూడా సెలవులివ్వాలని శ్రీ డాంగే ప్రదర్శకులతో చెప్పారు. గుజరాత్ ప్రజలు పాటిస్తున్న సత్యాగ్రహ పద్ధతికి మహారాష్ట్రులు పూర్తి సహకారం లభ్యం కాగలదని ఆయన హామీ ఇచ్చారు.

రాజ్యసభలో కేరళ సమస్య

న్యూఢిల్లీ, ఆగస్టు 19

కేరళ రాష్ట్రంలోని శాంతిభద్రతల పరిస్థితిని గురించి నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావనకు వచ్చింది.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పట్టాభిరామన్ ప్రశ్నకు కేంద్రవ్యవహారాల మంత్రి పండితపంత్ జవాబుచెప్పుతూ, శ్రీ నంబూద్రిపాద్ "అంతర్యుద్ధ" ప్రసంగం అధికార పాఠం తనకు అందలేదన్నారు. ఆ ప్రసంగంపై కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యా తీసుకోలేదనీ, ప్రధానమంత్రికీ, కేరళ ముఖ్యమంత్రికీ మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు మాత్రం జరిగాయనీ ఆయన చెప్పారు.

కేరళలో ఆ తరువాత జరిగిన ఘటనలనూ ముఖ్యమంత్రిప్రకటనలనూ ఏమైనాసంబంధంగలదా అని ప్రశ్నించగా అది అభిప్రాయానికి సంబంధించిన విషయమని శ్రీ పంత్ చెప్పారు.

నెహ్రూ-నంబూద్రిపాదల మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలనుగురించి అడిగిన ప్రశ్నకు శ్రీ పంత్ జవాబు చెపుతూ ఇలా అన్నారు:

"ముఖ్యమైన ఇద్దరు వ్యక్తులమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయంటే అందులో కొంత విషయం వుండగలదని నేను విశ్వసించుతున్నాను".

కేరళలో ప్రస్తుతం శాంతియుత పరిస్థితులున్నాయనీ, అక్కడకొందలు రాజ్యాంగవిధ్వంసకర ప్రాథమిక పాత్రకులను అనుభవించుతున్నారనీ భారత ప్రభుత్వం సంతృప్తి పడిందా అని శ్రీ పట్టాభిరామన్ మళ్ళీ ప్రశ్నించగా అడిగారు.

ఈ ప్రశ్నకు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త తన అభ్యంతరం తెలియచెప్పారు.

అదనపు పెనాల్టీలు

కరీంనగరు శాసనసభ్యులకు రళావారి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 19

రైతులపట్ల అంటి అనుకూలం చేసిన అదనపు పెనాల్టీలను వాపసుచేయవలసిందని ఉత్తర్వులను జారీ చేసినట్లు రెవెన్యూమంత్రి కళా వెంకటరావుగారు కరీంనగరు జిల్లా శాసనసభ్యులు శ్రీ సి. హెచ్. జగన్నాథరావు, శ్రీ కె. వి. నరసింహారావుగార్లకు తెలియజేశారు.

ఈ బిల్లు వల్లతమకుమాత్రం ఒరగేది ఏమీలేదని ప్రజలకు తెలుసన్నారు.

నవయుగ ఫిల్మ్స్ వారి

Rajya FILMS PRESENT

SUNIL DUTT SHAKILA

పోస్టుబాక్స్ నెం. 999

సునీల్ దత్, షకీలా, పూర్ణిమ

POST BOX 999

MUSIC: KALYANJI-VEERJI

PRODUCED & DIRECTED BY RAVINDRA DAVE

నేడే చూడండి

రాజమండ్రి - కుమారి పిక్చర్ ప్యాలెస్

రేపటి నుండి

విజయవాడ - శ్రీ మారుతీ సినిమా

—నవయుగ

MICO

నేలలోని చీడ పురుగులను

(వాన పాములు, తవుటి పాములు) అదుపులో పెట్టడానికి

"మైకో" 20% హెవీ టాల్కోర్ ఎమల్సి ఫయబుల్ కాన్సెన్ట్రేట్ వాడండి

కట్ వరప్పుకు

"మైకో" 20% ఎన్‌డ్రిన్ ఎమల్సి ఫయబుల్ కాన్సెన్ట్రేట్ వాడండి

నేలలోని పేడ పురుగులకు

"మైకో" హెప్టాక్లోర్ 3% వాడండి. వెంటనే వాడటానికి వీలైనది.

మొక్క చీడ పురుగులకు

"మైకో" 25% పారాథియన్ — డెట్టబుల్ పౌడర్ వాడండి.

తేమను పోగొట్టడానికి

మైకావ్ W-50 (50% కాపర్ డెట్టబుల్ పౌడర్)

పౌడరి బిల్డ్యూ 'మైకో' 999 వాడండి

మైసూరు ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ,

31 - ఏ, నార్త్ బీచ్ రోడ్డు, మద్రాసు — 1.



డిస్ట్రిబ్యూటర్లు - ఆంధ్ర: నవయుగ ఫిల్మ్స్. సీడెడ్: వసంతా & మహాత్మా పిక్చర్స్.

వైజాగ్: శ్రీ నేషనల్ అప్డ్రిక్చర్స్. మైసూర్: రాజశ్రీ పిక్చర్స్.

సంపాదకవర్గం: కొడూరు పూడిపుంతరావు (అధ్యక్షులు); కాళ్ళకూరి కాళగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి - ఎడిటర్, ప్రింటర్, & పబ్లిషర్, విశాలాంధ్ర విద్యాన సమితి తరపున కాళ్ళకూరి కాళగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 2.